## కర్ణాటక రోడ్డు ప్రమాదంపై పవన్ కల్యాణ్ స్పందన

మొదటి పేజి తరువాయి

నలుగురు మృత్యువాతపడ్డారు. దీనిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. కర్ణాటకలోని సింధనూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వేద పాఠశాల విద్యార్థులు, ఆ వాహన డ్రైవర్ మృతి చెందడం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని వెల్లడించారు. కర్నూలు జిల్లా మంత్రాలయంలోని వేద పాఠశాలకు చెందిన విద్యార్థులు హంపిలో ఆరాధనోత్సవానికి వెళుతూ ఈ ప్రమాదానికి గురయ్యారని తెలిసిందని వివరించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని... మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని పవన్ స్పష్టం చేశారు.

## గతంలో ఫామ్ హౌస్ లో లబ్ధిదారులను ఎంపిక చేశారు: సీతక్క

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర వ్యాప్తంగా నిన్న 3,410 గ్రామాల్లో గ్రామసభలు జరిగాయని మంత్రి సీతక్క తెలిపారు. 96 శాతం గ్రామాల్లో ప్రశాంతంగా గ్రామసభలు జరిగాయని చెప్పారు. పదేళ్ల తర్వాత గ్రామసభలు జరిగినందుకు ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. గ్రామసభల ద్వారా పథకాలకు లబ్ధిదారులను గుర్తిస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఫామ్ హౌస్ లో కూర్చొని లబ్ధిదారులను ఎంపిక చేశారని దుయ్యబట్టారు. గతంలో ఎమ్మెల్యేలు చెప్పిన వారికే పథకాలు అందాయని విమర్శించారు. తమ ప్రజాప్రభుత్వంలో గ్రామసభల్లో ప్రజల మధ్యే లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు జడ్జిలు నియమాకం

మొదటి పేజి తరువాయి

తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు పలువురు న్యాయమూర్తులను ఎంపిక చేసేందుకు సుప్రీంకోర్టు ప్రధాన నాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలో ఇటీవల న్యూఢిల్లీలో సమావేశమైంది. అందుకు పలువురు న్యాయమూర్తుల పేర్లను కేంద్రానికి సిఫార్స్ చేసింది. వీరి నియమాకానికి సంబంధించి.. ఈ రోజు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసింది. అయితే హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తులు ఉండాల్సి ఉంది. కానీ ప్రస్తుతం 28 మంది న్యాయమూర్తులే ఉన్నారు. ప్రస్తుతం కొలీజియం సిఫారసు చేసిన ఇద్దరూ వస్తే ఆ సంఖ్య 30కి చేరుతుంది. మరో ఏడుగురు న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే తెలంగాణ హైకోర్టులో పలు ఖాళీలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నలుగురు న్యాయమూర్తుల పేర్లను సిఫార్స్ చేశారు. వీరు న్యాయమూర్తులుగా ప్రమాణం చేయనున్నారు.

## కర్ణాటక బీజేపీలో కుమ్ములాట...
## గాలి జనార్ధన్ రెడ్డి, శ్రీరాములు మధ్య రగడ

**తన కెరీర్ అంతం చేసేందుకు జనార్ధన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారన్న శ్రీరాములు**

**బీజేపీ రాష్ట్ర నాయకత్వాన్ని ప్రభావితం చేస్తున్నారని వ్యాఖ్యలు**

**అవసరమైతే పార్టీకి రాజీనామా చేసేందుకైనా సిద్ధమని వెల్లడి**

కర్ణాటక బీజేపీలో అంతర్గత కుమ్ములాట మరింత ముదిరింది. మైనింగ్ కింగ్, ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డి... మాజీ మంత్రి శ్రీరాములు మధ్య కలహాలు తీవ్రరూపు దాల్చాయి. తన రాజకీయ జీవితానికి అంతం పలికేందుకు గాలి జనార్దన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారంటూ శ్రీరాములు ఆరోపిస్తున్నారు. పార్టీ నుంచి తప్పుకునేందుకైనా తాను సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. "గాలి జనార్దన్ రెడ్డి నాపై బీజేపీ రాష్ట్ర నాయకత్వాన్ని ఉసిగొల్పుతున్నారు. జనార్దన్ రెడ్డి ఒక నియంతలా వ్యవహరిస్తున్నారు. తన స్వార్థ ప్రయోజనాలకు అనుగుణంగా పార్టీ నాయకత్వం నడిచేలా పావులు కదుపుతున్నారు. నేను గత మూడు దశాబ్దాలుగా బీజేపీ విధేయుడిగా ఉన్నాను. ఎప్పుడూ పార్టీకి ద్రోహం తలపెట్టలేదు" అని స్పష్టం చేశారు. శ్రీరాములు తాజాగా మీడియాతో మాట్లాడుతూ, బీజేపీ కర్ణాటక వ్యవహారాల ఇన్చార్జి రాధామోహన్ అగర్వాల్ పైనా తీవ్ర ఆరోపణలు చేశారు. ఇటీవల రాష్ట్ర బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో అగర్వాల్ తనను అవమానానికి గురిచేశాడని శ్రీరాములు మండిపడ్డారు. "సందూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో బీజేపీ ఓటమికి నేనే కారణమని అగర్వాల్ నిందించారు. బీజేపీ అభ్యర్థి బంగారు హనుమంత కోసం నేను పనిచేయలేదని ఆయన ఆరోపణలు చేశారు. నా కారణంగానే పార్టీ ఓడిపోయిందని అభాండాలు వేశారు. ఈ వ్యవహారంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర మౌనం వీడాలని కోరుకుంటున్నా. సందూర్ నియోజకవర్గంలో నేను ఎంతో చురుగ్గా ప్రచారం చేశానని విజయేంద్రకు తెలుసు" అని శ్రీరాములు వివరించారు.

## టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న టీమిండియా

మొదటి పేజి తరువాయి

సెకండ్ బ్యాటింగ్ చేసే సమయంలో మంచు కారణంగా బంతిపై గ్రిప్ జారిపోతూ ఉంటుంది. దాంతో బౌలర్లు ఇబ్బందిపడుతుంటారు. ఇక, ఇరు జట్ల టీ20 స్పెషలిస్టులతో బలంగా కనిపిస్తుండడంతో హోరాహోరీ పోరు ఖాయమనిపిస్తోంది.

**టీమిండియా...**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి.

**రిజర్వ్ బెంచ్...**

మహ్మద్ షమీ, వాషింగ్టన్ సుందర్, ధ్రువ్ జురెల్, హర్షిత్ రాణా

**ఇంగ్లండ్ జట్టు...**

జోస్ బట్లర్ (కెప్టెన్), బెన్ డకెట్, ఫిల్ సాల్ట్, హ్యారీ బ్రూక్, లియాం లివింగ్ స్టోన్, జాకబ్ బెతెల్, జేమీ ఒవెర్టన్, గస్ అట్కిన్సన్, జోఫ్రా ఆర్చర్, అదిల్ రషీద్, మార్క్ ఉడ్.

## బీజేపీకి మద్దతు ఉపసంహరించుకున్న ఎమ్మెల్యేకు నితీశ్ కుమార్ షాక్

బీరెన్ సింగ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి ఇక్కడి నుంచి గెలిచిన జేడీయూ ఎమ్మెల్యే మద్దతును ఉపసంహరించుకున్నారు. దీంతో పార్టీ అధినేత నితీశ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా అందరూ భావించారు. కానీ అంతలోనే నితీశ్ కుమార్ షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించిన ఎమ్మెల్యేపై వేటు వేశారు. పార్టీ అధిష్ఠానం ఆ ఎమ్మెల్యేను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. 2022లో జరిగిన మణిపూర్ అసెంబ్లీ ఎన్నికల్లో 60 స్థానాలకు గాను బీజేపీ 32, జేడీయూ 6 స్థానాల్లో విజయం సాధించింది. జేడీయూకు చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు ఆ తర్వాత బీజేపీలో చేరారు. దీంతో జేడీయూకు ఒక ఎమ్మెల్యే మాత్రమే మిగిలాడు. ఇప్పుడు ఆ ఎమ్మెల్యే మద్దతు ఉపసంహరించుకున్నాడు. ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవడంతో నితీశ్ కుమార్ ఆయనపై బహిష్కరణ వేటు వేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

## ట్రంప్ నిర్ణయంతో అప్రమత్తమైన భారత్.. వారిని వెనక్కి రప్పించే యోచనలో కేంద్రం..!

మొదటి పేజి తరువాయి


సరైన పత్రాలు లేకుండా దాదాపు 18,000 మంది భారతీయులు అమెరికాలో అక్రమంగా నివసిస్తున్నట్లు కేంద్రం గుర్తించింది. అయితే, వాస్తవానికి ఆ సంఖ్య మరింత ఎక్కువ కూడా ఉండొచ్చని అంచనా. తాజాగా కొత్త అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల నేపథ్యంలో వాళ్లందరినీ వెనక్కి పిలిపించాలని కేంద్ర ప్రభుత్వం



భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. దీనికోసం ఓ సమగ్ర ప్రణాళికను రూపొందించబోతోందని పేర్కొన్నారు. కాగా, ఎన్నికల ప్రచారంలో అక్రమ వలసదారులపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అక్రమ వలసదారులను ర్యాడికల్స్, టెర్రరిస్టులుగా అభివర్ణించారు. అలాంటి వాళ్లు అమెరికా గడ్డపై నివసించేందుకు ఏమాత్రం అర్హులు కాదని వ్యాఖ్యానించారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే వలసలపై ఉక్కుపాదం మోపుతానని ప్రకటించారు. అందుకు అనుగుణంగానే బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఆచరణలో పెట్టేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే జన్మతః పౌరసత్వ హక్కును కూడా రద్దు చేశారు. అమెరికా పౌరులకు పుట్టిన వారికే కాకుండా.. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా అమెరికా పౌరసత్వం లభిస్తుంది. 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ప్రకారం అప్పటి నుంచి ఈ జన్మతః పౌరసత్వ విధానం కొనసాగుతున్నది. అయితే, దీన్ని రద్దు చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. 'అక్రమ వలసదారులకు, తాత్కాలిక వీసాపై అమెరికాకు వచ్చిన వారికి పుట్టే పిల్లలకు లభించే జన్మతః పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించబోదు' అని ట్రంప్ ప్రకటించారు. ఈ నిర్ణయంతో లక్షలాది మంది భారతీయులపై తీవ్ర ప్రభావం చూపించనున్నట్టు నిపుణులు చెప్తున్నారు. ఇక ట్రంప్ చర్యల నేపథ్యంలో అప్రమత్తమైన భారత ప్రభుత్వం భారతీయులను తిరిగి వెనక్కి రప్పించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

# గడ్డ కట్టే చలిలో సమావేశానికి నడిచి వెళ్లిన మంత్రి నారా లోకేష్

మొదటి పేజి తరువాయి



భాగంగా విద్యా రంగ గవర్నర్ల సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో రూ.255 కోట్లతో మూడు ఎఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎఐ శిక్షణకు మద్దతు ఇవ్వడానికి.. శిక్షణ పొందిన ఎఐ వర్క్‌ఫోర్స్‌ను రూపొందించడానికి... అలాగే ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి మూడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ స్థాపనను ప్రభుత్వం మంజూరు చేసిందని వివరించారు. గతేడాది అంటే.. 2024-25 మధ్యంతర బడ్జెట్‌లో అందుకోసం రూ.255 కోట్లు కేటాయించామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ప్రపంచంలో పోటీతత్వాన్ని పెంచేందుకు పై దృష్టి సారించడం ద్వారా.. 2047 నాటికి 95% నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని తయారు చేయాలనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఈ సమావేశం వేదికగా మంత్రి నారా లోకేష్ తెలిపారు. కుటుంబానికి ఒక ఎంటర్‌ప్రెన్యూర్ వంటి కార్యక్రమాలకు విద్యా రంగ ఆవిష్కరణలు మార్గం సుగమం చేస్తాయని భావిస్తున్నామని పేర్కొన్నారు. ఐఐటీ మద్రాస్ వంటి భాగస్వామ్యం ద్వారా ఎఐ ఆధారిత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నాయకత్వం వహించడానికి ఆంధ్రప్రదేశ్ తన అభ్యాసకులను సిద్ధం చేస్తోందని చెప్పారు. విస్తృత ఉపాధి కల్పన, సౌకర్యవంతమైన వర్క్‌ఫోర్స్ మోడల్‌తో నిరంతర అప్ స్కిల్లింగ్ కార్యక్రమాల ద్వారా రాష్ట్రాన్ని గ్లోబల్ టాలెంట్ హబ్‌గా స్థాపించాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

**రాజధాని అమరావతికి మళ్లీ గుడ్ న్యూస్**

ఈ విధానంలో అధునాతన సాంకేతికతలను ఉపయోగించుకోవడంతోపాటు డీప్ టెక్‌కు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సాంకేతికత పరిష్కారాలను ప్రోత్సహిస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వేగవంతంగా మార్పు చెందుతున్న సాంకేతికలకు అనుగుణంగా పాఠ్యాంశాలు ఉండేలా విద్యా సంస్థలు, కార్పొరేట్‌ల భాగస్వామ్యంతో పని చేయాల్సి ఉందన్నారు.

**బిహార్ సీఎం నితీష్ కీలక నిర్ణయం.. ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరణ**

వెయ్యి కంటే ఎక్కువ మంది ఉద్యోగులు కలిగిన 42 శాతం సంస్థలు తమ దైనందిన కార్యకలాపాలకు ఎఐని చురుగ్గా వినియోగిస్తున్నాయని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ సోదాహరణగా వివరించారు. ఎఐ వినియోగంలో భారతదేశం (59%), యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (58%), సింగపూర్ (53%) అగ్రగామిగా ఉన్నాయని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.

ట్రాఫిక్ జామ్.. నడిచి వెళ్లిన నారా లోకేష్

మరోవైపు.. దావోస్‌లో పూర్తి ప్రతికూల వాతావరణం నెలకొంది. ఉష్ణోగ్రతలు పూర్తిగా పడిపోయాయి. దీంతో మైనస్ 7 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎముకలు కొరికే చలిలో సైతం దావోస్‌లో భారీగా ట్రాఫిక్ ఏర్పడింది. దీంతో మంత్రి నారా లోకేష్ ట్రాఫిక్‌లో చిక్కుకు పోయారు. దాంతో ఆయన.. కాలి నడకన నిర్ణీత సమయానికి కాంగ్రెస్ సెంటర్‌కు మంత్రి నారా లోకేష్ చేరుకొన్నారు. ఇక ఇదే దావోస్ వేదికగా.. టెమాసెక్ హోల్డింగ్స్ భారత స్ట్రాటజిక్ ఇనిషియేటివ్ హెడ్ రవి లాంబాతో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో టెమాసెక్ గ్రూపు అనుబంధ సంస్థ క్యాపిటా ల్యాండ్ ద్వారా ఇండస్ట్రియల్ పార్కులు, డాటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టాలని సూచించారు. వైజాగ్, తిరుపతి నగరాల్లో కమర్షియల్ స్పేస్ ఏర్పాటు చేయటంతో పాటు పారిశ్రామిక క్లస్టర్‌లలో మోడల్‌లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలన్నారు. దాని అనుబంధ సంస్థ సెంబ్ కార్ప్‌తో కలసి రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. వైజాగ్, తిరుపతిలో సెమా టెక్ టెలీ మీడియా ద్వారా డేటా సెంటర్లు, డాటా సెంటర్ పార్కుల ఏర్పాటుకు సహకరించాలన్నారు. అదే విధంగా పవర్ ట్రాన్స్‌మిషన్‌ను బలోపేతం చేయడం, గ్రిడ్ స్థిరత్వాన్ని మెరుగుపర్చడం, బ్యాకప్ కోసం సెంబ్ కార్ప్ ఇండియా ద్వారా పెట్టుబడులు పెట్టాలని వారిని మంత్రి నారా లోకేష్ కోరారు.

# రాజధాని నిర్మాణానికి రూ.11 వేల కోట్లు

మొదటి పేజి తరువాయి

రాజధాని నిర్మాణానికి రూ.11 వేల కోట్లు విడుదల చేయాలని హుడ్కో నిర్ణయించింది. ఈ మేరకు ముంబైలో జరిగిన హడ్కో బోర్డు సమావేశంలో నిర్ణయించినట్లు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ స్పష్టం చేశారు. రాజధాని అమరావతి నిర్మాణానికి హడ్కో ద్వారా రూ.11 వేల కోట్ల రుణం కోసం తమ ప్రభుత్వం సంప్రదింపులు జరిపిందని ఆయన గుర్తు చేశారు. ఈ సంప్రదింపులతో హడ్కో సానుకూలంగా స్పందించిందన్నారు. ఈ హడ్కో నిర్ణయంతో రాజధాని అమరావతి పనులు వేగవంతమవుతాయని ఆయన స్పష్టం చేశారు. గతేడాది మే, జూన్ మాసంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి ఆంధ్రప్రదేశ్ ఓటరు పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో గత ఐదేళ్లుగా.. అంటే 2019 నుంచి 2024 మే మాసం వరకు వైసీపీ పాలనలో రాష్ట్ర రాజధాని ఏదో.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొంది. అలాంటి వేళ.. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ఓటర్లు స్పష్టమైన తీర్పు ఇవ్వడంతో.. చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అంతేకాదు.. రాజధాని అమరావతితోపాటు రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి తాము సైతం సహాయ సహకారాలు అందిస్తామంటూ ఎన్నికల ప్రచారంలో బీజేపీ అగ్రనేతలు, ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సైతం ప్రకటించిన విషయం విధితమే. ఇక కేంద్రంలో ఎన్డీయే సర్కార్, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరడంతో.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది. కేంద్ర బడ్జెట్‌లో సైతం



అమరావతి నిర్మాణానికి నిధులు సైతం కేటాయిస్తోంది. ఇక దేశీ, విదేశీ సంస్థలు సైతం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి. మరోవైపు రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు ఆయన కేబినెట్ సహచరులు దావోస్‌లో పర్యటిస్తున్నారు. ఇంకోవైపు గత ఐదేళ్లలో రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు జరగలేదు. సరికద.. ఉన్న పరిశ్రమ అమర రాజా సైతం పక్క రాష్ట్రానికి తరలిపోయింది. అలాగే లూలు సంస్థ సైతం గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేయలేదు. కానీ చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తిరిన అనంతరం విశాఖ, తిరుపతి, విజయవాడలల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ సానుకూలంగా స్పందించింది. అలాంటి వేళ.. రాజధాని నిర్మాణానికి హుడ్కో నిధులు కేటాయించడం వల్ల.. ఆ ప్రాంతం మరింత త్వరితగతిన అభివృద్ధి చెందుతోందని అక్కడి వాసులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# మా జోలికి వస్తే కబడ్దార్...

మొదటి పేజి తరువాయి

**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ , బీజేపీ పార్టీలు ఒక్కటే అని ఎమ్మెల్సీ వ్యాఖ్యలు చేశారు.**

**సైఫ్ కేసు.. వాళ్లే చంపాలనుకున్నారా**

తెలంగాణలో అతిపెద్ద పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట అని కవిత అన్నారు. కేసీఆర్ రూ.1200 కోట్లను పెట్టి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాజకీయాలకు అతీతంగా యాదాద్రి అభివృద్ధి జరగాలన్నారు. లక్ష్మీనరసింహ స్వామి పుష్కరిణిని విరజానది పుష్కరిణిగా భావిస్తారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ గిరి ప్రదక్షిణలో పాల్గొనాలని కోరారు. మెట్ల ద్వారా స్వామివారి దర్శనం చేసుకుంటే గిరి ప్రదక్షిణం పూర్తవుతుందని తెలిపారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం సంవత్సర కాలంలో అభివృద్ధి కనిపించడం లేదని విమర్శించారు. ప్రజలకు సేవ చేయడానికి లక్ష్మీనరసింహస్వామి వారి దీవెనలు ఇవ్వాలని కోరుకున్నట్లు ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. ఉదయం నుంచి ఆపరేషన్ రోప్‌లో భాగంగా చింతల్ బస్తీలో జీహెచ్ఎంసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆ మార్గంలో ఉన్న అక్రమనిర్మాణాలు,



రోడ్డు పక్కన ఉన్న నిర్మాణాలను ఎక్కడికక్కడ తొలగించే చర్యలు చేపట్టారు. కూల్చివేతలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. కూల్చివేతల అంశాన్ని ఎమ్మెల్యే దానం దృష్టికి తీసుకెళ్లారు స్థానికులు. దీంతో వెంటనే దానం అక్కడకు చేరుకుని అక్కడి అధికారులపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇలాంటి కూల్చివేతలు చేయొద్దన్ని అనేక సార్లు చెప్పానని.. స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారంటూ అధికారులకు ఎమ్మెల్యే దానం నాగేందర్ ధమ్కీ ఇచ్చిన పరిస్థితి. ఎమ్మెల్యే ఇచ్చిన వార్నింగ్‌తో అధికారులు వెనక్కి తగ్గారు. వెంటనే అధికారులు అక్కడి నుంచి వెనక్కి తిరిగి వెళ్లిపోయారు. అయితే ఇటీవల కాలంలో దానం నాగేందర్ ఏదో విధంగా హాట్‌కామెంట్స్ చేస్తూ నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. కానీ అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేనే ఇలా కూల్చివేతలను అడ్డుకోవడం చర్చనీయాంశంగా మారింది. దానంకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి.

# రేషన్ కార్డులపై మంత్రి సీతక్క కీలక కామెంట్స్

మొదటి పేజి తరువాయి

టీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ఓట్లప్పుడే పథకాలు అరకొరగా ఇచ్చేవారన్నారు. కానీ ప్రజా అవసరాలు, ఆర్థిక వనరులను బట్టి పథకాలను అమలు చేస్తున్నామని వెల్లడించారు. పదేళ్లుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని.. అందుకే ఉద్దేశపూర్వకంగా బీఆర్ఎస్ గొడవలు చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్ మాటలు నమ్మి కొందరు ఆర్థిక సామాజిక రాజకీయ కుల సమగ్ర ఇంటింటి సర్వేలో పాల్గొనలేదని.. ఇప్పుడు వాళ్ళకి పథకాలు రావనే ఆందోళన ఉందన్నారు. ఏ ఒక్క అర్హుడు నష్టపోకుండా ప్రజాపాలన దరఖాస్తులు తీసుకున్నామని స్పష్టం చేశారు.

**మమ్మల్ని బతకనివ్వరా.. ఆ అధికారులపై దానం నాగేందర్ సీరియస్**

**ఆందోళన వద్దు..**

గ్రామ సభల్లో కూడా దరఖాస్తులు తీసుకుంటున్నామన్నారు. బీఆర్ఎస్ చేత కానితనం వల్లే సమస్యలు వస్తున్నాయన్నారు. పది సంవత్సరాల్లో అన్నీ సాఫీగా చేస్తే ఇన్ని సమస్యలు ఎందుకు అని ప్రశ్నించారు. వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు రైతుబంధు ఇచ్చారని.. కానీ రెక్కల కష్టాన్ని నమ్ముకున్న కూలీలకు ఎలాంటి సహాయం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు ఆందోళన



చెందాల్సిన అవసరం లేదని.. అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇతర పథకాలు ఇస్తామని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ హయాంలో అద్భుతాలు ఏమి జరగలేదన్నారు. బెలూన్ లాగా తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఒకే సారి అమాంతంపైకి రాలేదన్నారు. టీఆర్ఎస్ పాలనకు ముందు కాంగ్రెస్ హయాంలో తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందలేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేసి , ప్రైవేట్ కంపెనీలను ప్రోత్సహించి.. తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ బాటలు వేసిందని చెప్పుకొచ్చారు. మంచిని తమ ఖాతాల్లో, చెడును మంది ఖాతాల్లో వేయడం టీఆర్ఎస్‌కు అలవాటు అంటూ మంత్రి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

**ఇది నిరంతర ప్రక్రియ**

సీఎం వచ్చాక బీసీ కమిషన్ రిపోర్ట్ ఆమోదం అవుతుందని.. రిపోర్ట్ దాదాపుగా పూర్తి అయిందని తెలిపారు. సర్పంచ్ ఎన్నికలు త్వరగా నిర్వహిస్తామన్నారు. కేంద్రం నుంచి నిధులు ఆగిపోయాయని తెలిపారు. స్కీమ్‌లకు అప్లికేషన్లు నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. పాలన చేత గాదు అని తమ మీద విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పాలించ లేదా అని ప్రశ్నించారు. పదవులు మీద ఉన్న ఆకాంక్ష.. ప్రజల మీద బీఆర్ఎస్‌కు లేదన్నారు. కేటీఆర్ అందరికి రైతు బంధు ఇవ్వాలని అంటున్నారని.. 500 ఎకరాలు ఉన్నోళ్లకు రైతుబంధు ఇవొద్దని తమ ప్రభుత్వం అనుకుంటుందన్నారు. గ్రామ సభలో ప్రదర్శించే జాబితా మీద ప్రజల అభిప్రాయాలు తీసుకుని లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. నిజమైన పేద వారికి పథకాలు అందాలని.. అర్హులలో పార్టీలు చూడటం లేదన్నారు. చాలా కాలం నుంచి రేషన్ కార్డులు లేవని.. అందుకే ప్రజల్లో కొంత ఆందోళన కనిపిస్తోందని అన్నారు. అర్హులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని.. అర్హులందరికీ అందే వరకు కొనసాగుతూనే ఉంటాయని మంత్రి సీతక్క మరోసారి స్పష్టం చేశారు.



## తెలంగాణలో డ్రైపోర్టును నిర్మించి వేర్ హౌస్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామన్న సీఎం

మొదటి పేజి తరువాయి

మొబిలిటీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ వాహనాలను ప్రోత్సహించేందుకు రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఛార్జీలను రద్దు చేశామన్నారు. దేశంలో అత్యధిక ఎలక్ట్రానిక్ వాహనాల విక్రయాలు తెలంగాణలోనే జరుగుతున్నట్లు చెప్పారు. పర్యావరణ అనుకూల వాహనాల కోసం జీహెచ్ఎంసీలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను తీసుకువస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో కోటికి పైగా జనాభా ఉందని, 100 కిలోమీటర్ల మేర మెట్రో లైన్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు.

# ట్రిపుల్ ఐటీలో క్యాంటిన్లు ఏర్పాటు చేయాలి



- వేంపల్లె (కదిలించే వార్త) జనవరి 22: ఆర్జీయూకేటీ యూనివర్సిటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ, ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ల్లో విద్యార్థుల కొరకు క్యాంటీన్లు, సూపర్ మార్కెట్లను ఏర్పాటు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా, జిల్లా ఉపాధ్యక్షుడు దాదాపీర్ లు కోరారు. బుధవారం వేంపల్లెలో వారు విలేకరులతో మాట్లాడుతూ గతంలో ట్రిపుల్ ఐటీల్లో ఉన్న క్యాంటీన్లు, సూపర్ మార్కెట్లను మూసి వేయడం వలన విద్యార్థులు అవసరమైన వస్తువులు కొనుగోలు చేసేందుకు ఇబ్బందిగా మారినట్లు చెప్పారు. క్యాంటీన్లు, సూపర్ మార్కెట్ లేక పోవడంతో ట్రిపుల్ ఐటీల్లో పని చేసే అధ్యాపకులకు, విద్యార్థులకు కష్టాలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ట్రిపుల్ ఐటీల్లో ఎక్కువ మంది బాలికలు చదువు కొంటున్నారని చెప్పారు. క్యాంటీన్లు ఉన్నప్పుడు ప్రతి రోజూ సాయంత్రం పూట విద్యార్థులు, అధ్యాపకులు స్నాక్స్ తినేందుకు క్యాంటీన్లు వద్దకు వెళ్లి ఆకలిని తీర్చుకోవడం జరిగేది అన్నారు. అలాగే సూపర్ మార్కెట్ కు వెళ్లి అవసరమైన వస్తువులు ను కూడ కొనుగోలు చేసుకొనే వారని చెప్పారు. క్యాంటీన్లుపై రాజకీయ ప్రభావం ఉండడంతో ఉన్న క్యాంటీన్లు మూసి వేయడం జరిగిందని చెప్పారు. ట్రిపుల్ ఐటీలపై రాజకీయ జోక్యం లేకుండా చేయాలని చెప్పారు. దాదాపు 8 నెలల నుండి ఒంగోలు, ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీల్లో క్యాంటీన్లు, సూపర్ మార్కెట్ లను మూసి వేయడం శోచనీయమన్నారు. ఏ వస్తువు కావాలన్నా ఆన్ లైన్ లో బుక్ చేసుకోవాల్సిన పరిస్థితి విద్యార్థులకు, అధ్యాపకులకు నెలకొందని చెప్పారు. క్యాపస్ అవరణంలో ఉన్న క్వార్టర్స్ లో నివాసం ఉంటున్న అధ్యాపకులకు చెందిన పిల్లలకు కూడ పాలు కావాలన్నా దొరికే పరిస్థితి ఉందని కాబట్టి అధికారులు జోక్యం చేసుకొని ట్రిపుల్ ఐటీల్లో క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని కోరారు. ట్రిపుల్ ఐటీ అధికారుల నిర్లక్ష్యం ధోరణితో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి అధికారులు క్యాంటీన్లు, సూపర్ మార్కెట్ లను వెంటనే తెరపించాలని కోరారు.

# నేడు మోరీయా ప్రార్థన మందిరం ప్రారంభం




వేంపల్లె (కదిలించే వార్త) జనవరి 22: మండలంలోని కుమ్మరాంపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన మోరీయా ప్రార్థన మందిరాన్ని గురువారం ప్రారభిస్తున్నట్లు మందిరం నిర్వహకురాలు రత్నకుమారి, భాస్కర్ రావులు ఒక ప్రకటనలో తెలిపారు. మోరీయా ప్రార్థన మందిరాన్ని ప్రారంభించేందుకు హైదరాబాద్ కు చెందిన హెబ్రోన్ దైవ సేవకులు మత్తయి, కడపకు చెందిన దైవ సేవకులు ఆనంద్ రాజ్ లు విచ్చేస్తున్నట్లు చెప్పారు. మోరీయా ప్రార్థన మందిరం ప్రారంభం అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరుగుతుందని చెప్పారు. అందరి సహకారంతో ప్రార్థన మందిరాన్ని నిర్మించినట్లు చెప్పారు. అలాగే కార్యక్రమానికి విచ్చేసిన వారందరికి భోజన సౌకర్యం కూడ కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

# పాతర్లపల్లి హైస్కూల్ ఎంఎల్ఏ ఆకస్మిక తనిఖీ



రణస్థలం (కదిలించే వార్త) జనవరి 22: రణస్థలం మండలం పాతర్లపల్లి హైస్కూల్ ను బుధవారం ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ ఈ ఆర్) ఆకస్మికంగా తనిఖీ చేశారు, పాఠశాల తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు, విద్యార్థుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి నవ సమాజ నిర్మాణానికి, బావితరాల బంగారు బవిష్యత్ కి ఉపాధ్యాయు లదే ప్రముఖ పాత్రని ఎన్ ఈ ఆర్ అన్నారు. విద్యార్థుల సమస్యల విషయమై సంబంధిత అధికారులు తమ దృష్టికి తీసుకువస్తే అందరమూ కలసి సమస్య పరిస్కారానికి ఆలోచన చేసే అవకాశం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కూటమి నేతలు పాల్గొన్నారు.



# ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి


## -డిడి రమేష్ రెడ్డి



కూడేరు (కదిలించే వార్త) జనవరి 22: పశు పోషకులు ,రైతులు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆ శాఖ అనంతపురం డివిజన్ డిడి రమేష్ రెడ్డి సూచించారు. బుధవారం కూడేరు మండల పరిధిలోని కొర్రకోడు , బ్రాహ్మణపల్లి గ్రామాల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు .ఈ శిబిరాలను ఆయన ఆకస్మికంగా తనఖీ చేశారు .పశువులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు.ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే పశువులు వ్యాధుల బారిన పడకుండా రక్షించుకోవచ్చని పశువుల పెంపకం దారులకు ,రైతులకు ఆయన సూచించారు. ఉచిత పశు ఆరోగ్య శిబిరాల ద్వారా పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు శ్రీనివాసులు ,శ్వేత , ఎల్ఎస్ఏ భాగ్యలక్ష్మి , ఏహెచ్ఏలు దామోదర్ ,రఘువర్ధన్, రామాంజనేయులు , భవాని సుబ్బరాయుడు ,రాఘవ సర్దార్ భాష తదితరులు పాల్గొన్నారు.



# పంచాయితికి ఓక మోడల్ ప్రైమరీ పాఠశాల అవసరం



రణస్థలం (కదిలించే వార్త) జనవరి 22: పంచాయతీ కి ఒక మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు అవసరం అనే అంశాన్ని విద్యాశాఖామంత్రి దృష్టికి తీసుకు వెళ్లాలని ఎచ్చర్ల నియోజక వర్గం పరిధి విద్యాశాఖ అధికారులు స్థానిక శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ ఈ ఆర్) గారికి విజ్ఞప్తి చేశారు. విద్యాశాఖ లో సమూల మార్పులే లక్ష్యంగా కృషి చేస్తున్న మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు గారు.. జీవో 117 పై ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు గారు ఇచ్చిన రెప్రజెంటేషన్ పై స్పందించి జీవో రద్దు చేయాలని నిర్ణయం పై స్వాగతిస్తున్నామనీ, అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని.. మరియు ప్రతి పంచాయతీ కి ఒక మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు ప్రతిపాదన అంశాన్ని విద్యాశాఖామంత్రి వారి దృష్టికి తీసుకొని వెళ్లాల్సిందిగా విద్యాశాఖ అధికారులు ఎమ్మెల్యే గారికి బుధవారం కోరారు.

# నిత్యాన్నదన పథకానికి విరాళం




చక్రాయపేట (కదిలించే వార్త) జనవరి 22: గండి క్షేత్రం లో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి దాతలు 50 వేలు విరాళంగా ఇచ్చారు. అన్నమయ్య జిల్లా కలకడ మండలం దేవులపల్లి కి చెందిన పోలితి అంజనకుమార్ ఆయన సతీమణి మేనకా దేవీ లు 50,116 ల నగదును ఆలయ అధికారులకు అందజేశారు. వారికి కండువా తో సన్మానించి స్వామి వారి దర్శనం చేయించారు ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో గండి క్షేత్రం మాజీ చైర్మన్ కల్లూరి వెంకటస్వామి ,ఆలయ సిబ్బంది మురళీ పాల్గొన్నారు

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం నర్సంపేట దొంతి మాధవరెడ్డి

ఎమ్మెల్యే ప్రసంగానికి అడుగడుగునా అడ్డుపడిన ప్రతిపక్షం

ఋరుణమాఫీ కానీ రైతుల నిరసన

జాబితాలో లేని అర్హులు.ఆందోళన పడుతున్న గ్రామ ప్రజలుఐ

గ్రామంలో నాలుగు సంవత్సరాలలో 500 ఇండ్లు నిర్మిస్తాం

నల్లబెల్లి గ్రామంలో ఎన్నడూ జరగని విధంగా పోలీస్ బలగాలతో

గ్రామ సభ నిర్వహించడం గ్రామ ప్రజల ఆశ్చర్యానికి గురయ్యారు

శాంతి భద్రతలకు భంగం కలగకుండా పోలీసుల యంత్రాంగం.

# భద్రతా బలగాలతో గ్రామసభ







వరంగల్ (కదిలించే వార్త) జనవరి 22: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు పథకాలు అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేలలో భాగంగా నేడు నల్లబెల్లి మండలం నల్లబెల్లి గ్రామసభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. ప్రభుత్వం చేపట్టిన నాలుగు హామీల గురించి వివరించి లబ్ధిదారుల పేర్లు తెలపడం జరిగింది. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని గ్రామానికి 500ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం ఈనెల ఆఖరిలో 150 ఇండ్లు నిర్మాణానికి అమలు.అర్హులై ఉండి జాబితాలో పేరు లేని వారు కొత్తగా దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించామని అధికారులకు సూచించారు దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం ఉంటుందని వెల్లడించారు. దీనిపై అర్హులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు. పదేళ్లు ఎదురుచూస్తున్న నిరుపేదలకు కొత్త రేషన్ కార్డుల మంజూరు సాగు చేసే ప్రతి రైతుకి రైతు భరోసా. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మొదటి ప్రాధాన్యత నిరుపేదలకు. భూమి లేకుండా కష్టపడి ఉపాధి హామీ పనికి వెళ్తున్న వారికి ఆత్మీయ భరోసా. ఇలాంటి మంచి పథకాలు ప్రవేశపెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు. సంక్షేమ పథకాలు తెలిపే క్రమంలో అడుగడుగునా ప్రతిపక్షం, విమర్శలతో కొంత సమయం గందరగోళం అయినా అర్హులైన వారి పేర్లు జాబితాలో లేకపోవడం ఆశ్చర్యమని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రతిపక్ష నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉదిరిపికొండలో అంగరంగ వైభవంగా ఊర దేవర

## -మార్మోగిన పెద్దమ్మ దేవత నామ స్మరణ





కూడేరు (కదిలించే వార్త) జనవరి 22: కూడేరు మండల పరిధిలోని ఉదిరిపికొండలో పెద్దమ్మ దేవత ఊర దేవర కార్యక్రమాన్ని గ్రామస్తులు రెండు రోజులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి దాటాక పెద్దమ్మ దేవతకు మంగళ వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో బోనాలను తీసుకెళ్లారు . అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి దున్నపోతు బలి ఇచ్చారు . ఈ సందర్భంగా పెద్దమ్మ దేవత నామ స్మరణ మార్మోగింది గ్రామం సుభిక్షంగా ఉండేలా చూడు తల్లి అంటూ గ్రామస్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఊర దేవర కార్యక్రమానికి గ్రామస్తులు బంధు మిత్రులను ఆహ్వానించడంతో పెద్ద ఎత్తున తరలివచ్చారు .దీంతో బుధవారం గ్రామం జనసంద్రమైంది. ప్రజలతో కిటకిటలాడింది .వచ్చిన అతిథులకు గ్రామస్తులు విందు ఏర్పాటు చేసి వారితో సంతోషంగా గడిపారు.

# విద్యార్థుల ఉన్నత స్థితికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

## మండల విద్యాశాఖ అధికారిని- 2, బి.లావణ్య ,





రణస్థలం (కదిలించే వార్త) జనవరి 22: మండలంలోని పలుపఠశాలలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి విద్యా వ్యవస్థ లో జరిగే మార్పులకనుగుణంగా విధులు నిర్వహణలో ఉపాధ్యాయులు మెళుకువలు తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా వుందని ఆమె అన్నారు. ఆమె తనిఖీలు నిర్వహించే పాఠశాలలలో విద్యార్థుల విద్యాప్రమాణాలు స్థాయిలు పర్సిలించారు అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న బోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి పాఠశాలలో భోజనం చేసే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.

# గ్రామం సుభిక్షంగా ఉండేలా చూడండి తల్లీ

## -ముద్దలాపురంలో ఘనంగా ఊరి దేవర



కూడేరు (కదిలించే వార్త) జనవరి 22: కూడేరు మండల పరిధిలోని ముద్దలాపురంలో ముత్యాలమ్మ , పెద్దమ్మ దేవతల నామ స్మరణ బుధవారం మార్మోగింది. గ్రామస్తులు ముత్యాలమ్మ పెద్దమ్మ దేవతల ఊర దేవర కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు ఆయా దేవతలకు మంగళ వాయిద్యాలు నడమ బోనాలను తీసుకువెళ్లి సమర్పించారు. గ్రామం సుభిక్షంగా ఉండేలా చూడండి తల్లి అంటూ అమ్మవార్లను గ్రామస్తులు వేడుకున్నారు. కూర దేవరకు బంధు మిత్రులను ఆహ్వానించడంతో పెద్ద ఎత్తున తల్లి వచ్చారు దీంతో గ్రామం కిటకిటలాడిపోయింది. వచ్చిన అతిథులకు గ్రామస్తులు విందు ఏర్పాటు చేశారు.

# రోడ్లపై మోటర్ బైకులు - ట్రాఫిక్ కు అంతరాయం



వేంపల్లె (కదిలించే వార్త) జనవరి 22: వేంపల్లెలోని పులివెందుల రోడ్డులో ఉన్న హెచ్ డిఎఫ్ బ్యాంకు సమీపంలో రోడ్డుపై మోటర్ బైకులు పెట్టడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుంది. పులివెందుల రోడ్డులో టి షాపులు ఉండడంతో ప్రజలు గంటల కొద్ది టి షాపుల్లో కూర్చొని రోడ్లపై వాహనాలు పెట్టడంతో అటు ఇటు వెళ్లే వాహనాలకు అడ్డంకిగా మారింది. కొన్ని సందర్భాల్లో అ ప్రాంతంలో వాహనాలపై వెళ్లే వారికి ప్రమాదాలు జరిగాయి. ఎక్కువగా పులివెందుల రోడ్డులో వేలాది వాహనాలు తిరుగుతుంటాయి. అలాగే పాఠశాల వాహనాలు కూడ తిరుగుతున్నాయి. అలాంటి రహదారిలో రోడ్డుపై వాహనాలు పెట్టడంతో తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఉదయం నుండి సాయంత్రం వరకు వాహనాలు రోడ్డుపైనే ఉంటాయి. పోలీసులు ఇప్పటికైనా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేసేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# బీజేపీ కార్యకర్త మేడపెల్లి కిరణ్ పార్థివ దేహానికి నివాళ్లులు అర్పించిన రాణా ప్రతాప్ రెడ్డి



వరంగల్ (కదిలించే వార్త) జనవరి 22: నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన బీజేపీ కార్యకర్త మేడపల్లి కిరణ్ కుమార్ ఈరోజు ఉదయం గుండెపోటుతో మృతి చెందిగా విషయం తెలిసి కిరణ్ పార్థివ దేహాన్ని సందర్శించి,పూల మాల వేసి,నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమ యాత్రలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మండల నాయకులు గ్రామ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా అభయాంజనేయ స్వామి ఆరవ వార్షికోత్సవం



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 22: పులివెందుల టు కదిరి రోడ్డు మార్గాన కొలువైయున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆరవ వార్షికోత్సవం ఆలయ నిర్వాహకులు షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయాస్తమాన ఆలయంలో గణపతి పూజ నవగ్రహ పూజ కలిశారాధన అభయాంజనేయ స్వామికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిస్తూ అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉత్సవ విగ్రహం తో ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు షరీఫ్ మాట్లాడుతూ అభయ ఆంజనేయ స్వామి ఆరవ వార్షికోత్సవం భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, వాటిలో భాగంగా అన్నదాన కార్యక్రమ దాత బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి.వి. ఎస్ ఆర్ సుబ్బారెడ్డి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమాలకు ముఖ్యదాతగా నిలిచి భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని వారి కుటుంబ సభ్యులకు అభయ ఆంజనేయ స్వామి సంపూర్ణ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సంప్రదించాలని భగవంతుని వేడుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద తీర్థ కార్యక్రమాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.




# ముగిసిన సప్తహాం





పులివెందుల (కదిలించే వార్త) జనవరి 22: పులివెందుల పట్టణ పరిధిలోని గీతా మందిరంలో ఈ నెల 16 నుంచి నిర్వహించిన ఏడు రోజుల ఘట్టాలతో నిర్వహించి బుధవారం భాగవత సప్తాహం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత హెడ్మాస్టర్ సివి రాఘవరెడ్డి చే ఉష పరిణయం పై ప్రవచన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగవత పండితులు భక్తులు పాల్గొన్నారు

# నాక్ లో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా దర్జీ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం.




పులివెందుల (కదిలించే వార్త) జనవరి 22: నేషనల్ అకాడెమి ఆఫ్ కన్స్ట్రక్షన్, ఆంధ్రప్రదేశ్ వారు పులివెందుల లోని నాక్ ట్రైనింగ్ సెంటర్ నందు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ఆధ్వర్యం లో కొత్తగా దర్జీ శిక్షణా కార్యక్రమం ప్రారంభించబడింది. ఈ శిక్షణకు 25మంది లబ్ది దారులు హాజరవుతున్నారు. శిక్షణ అనంతరం వీరికి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ధ్రువీకరణ పత్రం మరియు ఉపకారవేతనం తోపాటు టూల్ కిట్ అందించబడుతుంది. నాక్ నందు ప్రధాన మంత్రి విశ్వ కర్మ యోజన ద్వారా ధోబీ చాకలి కార్పెంటర్(చెక్కపని), తాపీ మేస్త్రి మరియు బార్బర్(మంగలి) లబ్ది దారులకు కూడా శిక్షణ ఇవ్వటం జరుగుతుంది. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన కార్యక్రమానికి దరఖాస్తు చేసుకొని ధ్రువపత్రం కలిగిన వారు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కావాలని తెలిచేస్తున్నాం. అంతే కాకుండా ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరు అయిన వారికి మధ్యాహ్న భోజన వసతి కూడా కల్పించటం జరుగుతుంది. కావున పులివెందుల పట్టణ మరియు పరిసర ప్రాంతాలవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాము. మరిన్ని వివరాలకు పులివెందుల లోని నాక్ శిక్షణా కేంద్రాన్ని సంప్రదించగలరు.



# వైసీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మదీనా దస్తగిరి కి ఘన సన్మానం



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 22: పులివెందులలోని మదిన దస్తగిరి నివాసంలో వైసిపి రాష్ట్ర నూర్‌బాషా అధ్యక్షులు రసూల్ ఆధ్వర్యంలో జిల్లా వైసీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా నియమితులైన మదీనా దస్తగిరి కి పూల మాలలు వేసి శాలువా కప్పి సన్మానించారు..మదీనా దస్తగిరి మాట్లాడుతూ నాపై నమ్మకంతో భాద్యతలు ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి కి శెట్టిపల్లె రఘురామ్ రెడ్డి కి మరియు జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుకుంటూ గత కాలంలో పార్టీ కోసం పార్టీ బలోపేతం కోసం చేసిన కృషి కంటే ఇప్పుడు ఎక్కువ ఉత్సాహంతో పార్టీ బలోపేతం కోసం పార్టీ విజయం కోసమే సర్వసత్తుల పని చేస్తానని పార్టీ అధిష్టాన ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొ ని ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి కార్యకరి కార్యకర్తలతో మమేకమై మా నాయకులతో కల్పించి వారి సమస్యలకు పరిష్కారం చూపిస్తూ. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ అలాగే జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రి చేసేంతవరకు నా శాయశక్తులా కృషి చేస్తానని మాట ఇస్తున్నాను.. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా జమ్మలమడుగు నూర్ భాషా సంఘం వైస్ ప్రెసిడెంట్ బెల్లంకొండ దస్తగిరి సురేంద్ర నీకేంది పదవి పదవి కాకపోయినా రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు సురేంద్రా మరియు వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

# అమిత్ షాను మంత్రివర్గం నుండి తొలగించాలి

## తొలగించేంతవరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతాం



కడప (కదిలించే వార్త) జనవరి 22: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి అధ్వర్యంలో కోటిరెడ్డి సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలిలో పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధృవకుమార్‌రెడ్డి, పులివెందుల మండలాధ్యక్షులు తుమ్మలూరు అనిల్‌కుమార్‌రెడ్డి ,పులివెందుల నియోజకవర్గ తధితర నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి పిలుపు మేరకు, జైబాపు,జైభీమ్,



జైసంవిధాన్ కార్యక్రమంలో భాగంగా, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కడప నగరం లో నిర్వహించిన ర్యాలిలో పాలగొన్న జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి గారు , పులివెందుల నియోజకవర్గ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువ కుమార్‌రెడ్డి,జిల్లాలోని అన్నీ నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ లు, పులివెందుల మండలాధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, రాజ్యాంగం పై దాడులు, జాతీయ నాయకులకు అవమానపరిచే విధంగా మాట్లాడుతున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, రాజ్యాంగం యొక్క స్ఫూర్తిని ప్రతి పౌరునికి తెలియాలని ఉద్దేశంతో ఈ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్తామని, అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించేంతవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల కాంగ్రెస్ పార్టీ నాయకులు తూపల్లి రాజారెడ్డి,సాయి, వినయ్ కుమార్, ప్రసాద్, షణ్ముక్, ప్రమోద్, బాబు, కుమార్, మోహన్ తధితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఆరోగ్యవంతమైన జీవితం సంస్థాగత విజయానికి కీలకం:

### డాక్టర్ జి. దుర్గా ప్రసాద్





వేముల (కదిలించే వార్త) జనవరి 22: వేముల మండలం యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ యొక్క తుమ్మలపల్లె యూనిట్ సంస్థాగత విజయానికి ఉద్యోగుల ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ "ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి చిట్కాలు" అనే అంశంపై సాంకేతిక ప్రసంగాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురంలోని కిమ్స్ సవేరా సీనియర్ వైద్యాధికారి డాక్టర్ జి.దుర్గాప్రసాద్ హాజరయ్యారు. ప్రఖ్యాత కన్సల్టెంట్ యూరాలజిస్ట్ మరియు మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్స నిపుణుడు, డా. ప్రసాద్ అనంతపురంలో అధునాతన వైద్య విధానాలకు చేసిన కృషికి ప్రసిద్ధి చెందారు. బంగారు పతక విజేత మరియు ప్రాంతం యొక్క మొదటి ప్రభుత్వ వైద్య కళాశాల పూర్వ విద్యార్థి, అతని పని అతనికి విస్తృతమైన ప్రశంసలను సంపాదించింది. తన ప్రసంగంలో, డాక్టర్ ప్రసాద్ కార్యాలయంలో సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడానికి అనేక కీలక అంశాలను ప్రస్తావించారు. క్రమం తప్పకుండా వ్యాయామం, యోగా మరియు సమతుల్య అలవాట్ల యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, ఈ అభ్యాసాలు వ్యక్తిగత శ్రేయస్సు మరియు వృత్తిపరమైన ఉత్పాదకత రెండింటికీ ఎలా దోహదపడతాయో హైలైట్ చేశారు. 70వ డిఎఇ ప్లాటినం జూబ్లీ వేడుకల్లో భాగంగా విపిన్ కుమార్ శర్మ పరిచయ ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమైంది. డాక్టర్ హరిదీప్ డాక్టర్ దుర్గా ప్రసాద్ ప్రొఫైల్‌ను సమర్పించారు, దాని తర్వాత చీఫ్ మేనేజర్ (ఈ/పి/ఏ) సోంజోయ్ ఛటర్జీ నుండి బొకేట్‌ను అందించారు. శ్రీ సుమన్ సర్కార్, జనరల్ మేనేజర్ (మిల్లు), మరియు శ్రీ కిషోర్ భగత్,డి జి ఎం (మైన్)/ హెచ్ ఓ డి సహా సీనియర్ అధికారులు, ఉద్యోగుల కోసం ఆరోగ్య స్పృహతో కూడిన కార్యక్రమాల ప్రాముఖ్యతను ప్రతిధ్వనించారు. డా. దుర్గా ప్రసాద్‌ను యుసిఐఎల్ సీనియర్ అధికారులు డిఎఇ ప్లాటినం జూబ్లీ మెమెంటో మరియు శాలువాతో సత్కరించారు. డా.హిమబిందు ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది. ప్రముఖులు పి. శ్రీహర్ష, అమ్జద్ అలీ, విజయ్ కుమార్, ఎల్. రాజేష్, టిసిఎస్ రెడ్డి, గోపీనాథ్ దాస్, జైసింహా రెడ్డి, ఎన్వి రెడ్డి, గణేష్ శంకర్, వాసుదేవ్ రెడ్డి, అభిజ్ఞాన్, సురేష్, చంద్రకళ, వై. అశ్విని, విలియం క్యారీ, మెత్యానంద్, నాగేంద్ర, అశోక్ రెడ్డి, రాఘవేంద్ర, శ్రీధర్ రెడ్డి, రామ్ ప్రసాద్. ఆరోగ్యం మరియు శ్రేయస్సు యొక్క సంస్కృతిని పెంపొందించడానికి, ఉద్యోగుల సంక్షేమానికి ఒక ప్రమాణాన్ని ఏర్పరచడానికి సంస్థ యొక్క నిబద్ధతను ఈ చొరవ నొక్కి చెప్పింది.

## ఆలూరు పట్టణంలో మెగా జాబ్ మేళా

### బహుజన టైమ్స్ స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా



పులివెందుల(కదిలించే వార్త) జనవరి 22: పులివెందులలోని ఎస్పీఎఫ్ కార్యాలయంలో స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ గారు మాట్లాడుతూ ఫిబ్రవరి 20వ తారీఖున ఆలూరు పట్టణంలోని ఇబ్రహీం ఫంక్షన్ హాల్ ఎల్లార్తి రోడ్డు నందు మెగా జాబ్ మేళా నిర్వహించబడును ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుండి దాదాపు 60 పైచిలుకు కంపెనీలు పాల్గొంటున్నాయి పదవ తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీ పీజీ ఐటిఐ డిప్లమో బీటెక్ అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందగలరని బహుజన టైమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ గారు స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ గారు తెలియజేశారు మరికొన్ని వివరాల కొరకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించండి 9966929835,8074404985,9581272375,9959911147

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిల ప్రతిభ



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 22: పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినిలు నందిని, జోష్ణ మైసూర్ లో 16 నుంచి 22 వరకు జరిగిన నేషనల్ ఇంటిగ్రేటెడ్ క్యాంపులో పాల్గొన్నారు. వీరు డ్రాయింగ్, గేమ్స్, కల్చరల్ యాక్టివిటీస్ లో పాల్గొన్నారు. నృత్యము మరియు ఇతర ప్రదర్శనలో ప్రతిభ కనపరచినందుకు మెమెంటో లను బహుకరించారు. వీరిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.బి. శ్రీనివాసులు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ డాక్టర్.యు.శ్రీనిత, శ్రీనివాసులు రెడ్డి అభినందించారు.ఈ క్యాంపులో వివిధ రాష్ట్రాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని వారి జీవన విధానాలను, సంస్కృతులను పరస్పరము తెలుసుకొనుట ద్వారా భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉందని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎల్.సుధీర,డాక్టర్.సి.బాల నారాయణ మరియు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలకు గరిష్టంగా 5 సం. సర్వీసు వుండేలా మార్గదర్శకాలు రూపొందించాలి....

### వై ఎస్ ఆర్ టీ ఏఫ్ రాష్ట్ర నాయకులు గంగాధర్ రెడ్డి...



తనకల్లు (కదిలించే వార్త) జనవరి 22: గరిష్ట పరిమితి 5 సంవత్సరాలు ఉపాధ్యాయుల బదిలీలలో గరిష్టంగా ఐదేళ్ల సర్వీసు వుండేలా మార్గదర్శకాలు రూపొందించాలని వై ఎస్ ఆర్ టీ ఏఫ్ రాష్ట్ర నాయకులు గంగాధర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి లోకేష్ కు లేఖ రాసినట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులకు 5 సంవత్సరాలు తప్పనిసరి బదిలీలు ఉన్నట్లుగానే ఉపాధ్యాయులకు కూడా 5 సంవత్సరాలు ఉండేలా చర్యలు తీసుకొని, రాబోయే జీ.ఓ లో మార్పులు చేసి ఎక్కువమందికి, మరింత ఎక్కువ ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోగలరని కోరారు.

## కదిరి ఏ బి సి డబ్ల్యూ ఓ బాలాజీ పై.మరియు నల్లచెరువు హాస్టల్ వార్డెన్. లక్ష్మి నారాయణ పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలి - అఖిల పక్ష విద్యార్థి సంఘాలు



నల్లచెరువు మండలం (కదిలించే వార్త) జనవరి 22: శ్రీ సత్య సాయి జిల్లా కదిరి డివిజన్ పరిధిలోని బీసీ హాస్టల్లో జరుగుతున్నటువంటి అవినీతిపై విచారణకు ఆదేశించాలని కోరుకుంటూ ఎక్కడ లేని విధంగా కదిరి హాస్టల్లో ప్రభుత్వం నిర్ణయించిన మెనూ కాకుండా ఆదాయానికి కక్కుర్తి పడి వార్డెన్లు నిర్ణయించిన నాసిరకమైనటువంటి భోజనం పెడుతూ విద్యార్థులకు కడుపు కొడుతున్న స్థానిక డివిజన్ అధికారి విచారణ పేరుతో వార్డెన్లకు చుక్కలు చూపిస్తూ డబ్బులు నెలకి 2 వేలు చొప్పున విచారణ పేరుతో వసూలు చేస్తున్నాడనీ అదేవిధంగా ఎదురు తిరిగిన వర్కర్లను వార్డెన్ లను క్రింద స్థాయి ఉద్యోగులను కులం పేరుతో విపరీతంగా తిట్టడం వంటి సంఘటనలు చాలా చోటు చేసుకొనాయ్ కానీ ఇతని పై ఇంత వరకు చర్యలు తీసుకోలేదు కానీ ఇతగాడి కి జీతం మూరెడు ఐతే అవినీతి అనకొండ బారడు అన్నట్టు ఉన్నదిఇన్ని ఆస్తులు బ్యాంక్ బ్యాలెన్స్ లు బినామీ ఆస్తులు పై విచారణ చేయాలి అదే విధంగా వార్డెన్ లకు బిల్లు లు పడుతూనే ఇతని 5% కమీషన్ ఇతనికి ఇవ్వక పోతే ఇతనీ ఉగ్ర రూపం ఎక్కడ చూడాల్సి వస్తోందో అని భయపడుతూ ఉద్యోగాలు చేయాల్సి వస్తుందో అని భయపడి వార్డెన్ లు బతుకు తున్నారు. కొంత మంది వార్డెన్ లను బినామీలు గా పెట్టుకొని ఎక్కడ ఏ డివిజన్ లో లేని గొడవలు కదిరి డివిజన్ లో వార్డెన్ ల మధ్య సృష్టించి ఏ బి సి డబ్ల్యు ఓ పబ్బం గడుపుకుటు వివాదాలకు కేరప్ అడ్రస్ ఐనా నల్లచేరువు హాస్టల్ వార్డెన్ ఐనా లక్ష్మి నారాయణ నీ కాపాడుతూ కొన్ని విద్యార్థి సంఘాల ను పెంచి పోషించి వచిన్నట్టు మాట్లాడుతూ తిటించడం రోజు గొడవలు చేసి డిపార్ట్మెంట్ పరువు తో పాటు కదిరి డివిజన్ యెక్క పరువు ను బజారుకు ఈడుస్తూ జిల్లా కలెక్టర్ ని సైతం తిటిస్తూనాడు అంటే ఇతని బరి తెగింపు ఏ స్థాయి లో ఉందో ఆలోచించుకోవాలి నకిలీ దృవీకరణ పత్రాలు ను సృష్టించి ఒక అటెండర్ గా ఒక వార్డెన్ గా వచ్చిన వీరికి కోట్లు ఆస్తులు ఎక్కడ నుంచి వచ్చాయి అని అక్రమ సంపాదన ద్వారా విద్యార్థుల కడుపు కొడుతూ సంపాదించిన డబ్బులు అని ఇప్పటికైనా ఇతని పైన విచారణ చేసి చర్యలు తీసుకొని కదిరి డివిజన్ బిసి హాస్టల్ విద్యార్థులను కాపాడి ప్రభుత్వం నిర్ణయించిన మంచి భోజనం పెట్టాలి అని కోరుకుంటూ చర్యలు తీసుకొని పక్షం లో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని తెలియజేస్తూ ఈ కార్యక్రమం లో విద్యార్థి సంఘాల నాయకులు.రాంప్రసాద్ (జీవిహెచ్ పి ఎస్) మహేంద్ర .నరసింహ (ఎస్ ఎఫ్).ఉపేంద్ర.(ఎన్ఎస్ఈవై). వాసుదేవ్ (ఏబీవీపీ) రాఘవేంద్ర.చంద్ర గారు మరియు తదితర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కృషితోనే విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



,పెనుకొండ (కదిలించే వార్త) జనవరి 22: సీఎం చంద్రబాబు కృషితోనే విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఆర్థిక భరోసా లభించిందని, ఆయన ఢిల్లీ పర్యటనల వల్లే రూ.11,440 కోట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక వీడియో ప్రకటన విడుదల చేశారు. ఉత్తరాంధ్రకే కాదు యావత్తు ఆంధ్ర రాష్ట్రానికే విశాఖ స్టీల్ ప్లాంట్ మణిహారన్నారు. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అంటూ ఆనాటి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు పోరాటాలు చేశారని, మరెందరో ప్రాణాలు సైతం ధారబోసి విశాఖ ఉక్కు పరిశ్రమను సాధించుకున్నారని గుర్తు చేశారు. అటువంటి ఉక్కు పరిశ్రమ తీవ్ర నష్టాల భారినపడిన నేపథ్యంలో ఎన్డీయే డబుల్ ఇంజన్ సర్కార్ అండగా నిలిచిందని తెలిపారు. విశాఖ ఉక్కు పరిశ్రమను నష్టాల నుంచి గట్టెక్కించడానికి సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేశారన్నారు. ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ.కేంద్ర ప్రభుత్వం ఏపీకి గుడ్ న్యూస్ చెబుతూనే వచ్చిందని, ఇదే క్రమంలో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన విశాఖ ఉక్కు పరిశ్రమకు 11,440 కోట్లు కేటాయించిందని తెలిపారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయిందని మంత్రి సవిత ఆరోపించారు. ఎన్డీయే డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్రతో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపైనా దృష్టి సారించిందన్నారు. ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కాంటే రూ.18 వేల కోట్లు అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ భరత్ కోరిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, బ్యాంకుల అప్పులకు రూ.1,150 కోట్లు.ఇలా రెండు విడతల్లో 1,650 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఆర్థిక సంక్షోభం నుంచి ఆదుకోడానికి సీఎం చంద్రబాబు కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు 11,440 కోట్లు ప్రకటించడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడికి ధన్యవాదాలు తెలిపారు.

**అప్పుడు...ఇప్పుడు ఆదుకున్నది చంద్రబాబే...**

ఇప్పుడే కాదు... గతంలోనూ విశాఖ ఉక్కు పరిశ్రమ కష్టాల్లో ఉంటే సీఎం చంద్రబాబు...అప్పటి కేంద్ర ప్రభుత్వాలతో మాట్లాడి నిధులు రప్పించారని మంత్రి సవిత తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా టీడీపీ ప్రభుత్వం కృషి చేసిందని 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని వెల్లడించారు. అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు. ఇప్పుడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు విశాఖ ఉక్కు పరిశ్రమను గట్టెక్కించింది సీఎం చంద్రబాబేనని తెలిపారు.

**స్వలాభం కోసం ఢిల్లీ చుట్టూ జగన్ ప్రదక్షిణలు**

అయిదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు తనపై ఉన్న కేసుల నుంచి బయటపడడానికి, స్వలాభం కోసం ఢిల్లీ చుట్టూ జగన్ రెడ్డి ప్రదక్షిణలు చేశారని మంత్రి సవిత మండిపడ్డారు. ఏ రోజూ రాష్ట్ర సమస్యల పరిష్కారానికి గాని, విశాఖ ఉక్కు పరిశ్రమను ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి గాని ఆయన కేంద్రాన్ని కోరలేదన్నారు. ఈ నిజాలను దాచేసి, తప్పుడు కూతలతో వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. తమ నాయకుడు చంద్రబాబు మాట మీద నిలబడే వ్యక్తి అని, మాయమాటలు, గాలి మాటలు చెప్పడం తమకు రాదని, అవి వైసీపీ నేతలకే సొంతమని మంత్రి సవిత విరుచుకుపడ్డారు. కేవలం ఏడు నెలల కాలంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు కృషి చేసి రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. ప్రస్తుతం దావోస్ లో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు తీసుకురాడానికి కృషి చేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.

## సమాచార హక్కు చట్టం(2005) నల్లబెల్లి మండల అధ్యక్షుడు కొమ్మురాజు



(కదిలించే వార్త) జనవరి 22: సమాచార హక్కు చట్టం 2005 మండల అధ్యక్షుడుగా కొమ్ము రాజు ను నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్,రాష్ట్ర ఆర్గనైజర్ చిట్టబోయిన విద్యాసాగర్ ఆదేశానుసారం. నర్సంపేట డివిజన్ ఉపాధ్యక్షులు రొట్టె సురేష్ మాట్లాడుతూ సహచట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం పొందవచ్చు. అని ప్రభుత్వ పథకాల నిధులు వివరాలు ఖర్చుల వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత జవాబుదారితనం సాధ్యమవుతుందన్నారు అనంతరం కొమ్ము రాజు కు నియామిక పత్రం అందజేయడం జరిగింది. అనంతరం కొమ్ము రాజు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పిస్తా నని నాపై నమ్మకం వుంచి మా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ కి నర్సంపేట్ డివిజన్ ఉపాధ్యక్షులు రొట్టె సురేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలి

### – అన్ని సంపదలోకెల్లా విద్యా సంపద గొప్పది
### – ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి



వేంపల్లె (కదిలించే వార్త) జనవరి 22: విద్యాలయాలు విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించినప్పుడే ఆ విద్యకు సార్థకత ఉంటుందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. స్థానిక శ్రీ వివేకానంద ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో తులసిరెడ్డి, రామకృష్ణ మఠం ఉపాధ్యక్షుడు సన్నివాసానంద స్వామి, ఎస్ఐ తిరుపాల్ నాయక్ పాల్గొన్నారు. తులసిరెడ్డి మాట్లాడుతూ అన్ని సంపదలోకెల్లా విద్యా సంపద గొప్పదని, నైతిక విలువలు లేని విద్య సమాజానికి ప్రమాదకరమని తెలిపారు. నైతిక విలువ లేని విద్య సప్త మహాపాతకమన్నారు. స్వామి వివేకానంద స్పూర్తితో కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి పాఠశాలను ప్రారంభించారన్నారు. పిల్లలకు బాల్యం నుంచే సేవగుణం కలిగే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సాహించాలని స్వామి సన్నివాసానంద ఉద్భవించారు. అలాగే చిన్నప్పటి నుండి అబద్ధాలు చెప్పకుండా నిజాలు చెప్పే అలవాటును పిల్లలకు నేర్పాలని ఎస్ఐ తిరుపాల్ నాయక్ వెల్లడించారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విధ్యార్థులకు కరస్పాండ్ రామాంజనేయరెడ్డి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రోడ్ల నిర్మాణంలో ఎక్కడ ఆలసత్వానికి తావు లేకుండా, నాణ్యతలో రాజీ పడకుండా రోడ్లు నిర్మించండి .

### గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రజలు.
### సిసి రోడ్లు నిర్మాణం జరుగుతున్న పనులను పరిశీలించిన మంత్రి సవితమ్మ





రొద్దం (కదిలించే వార్త) జనవరి 22: రొద్దం : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాలలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని మంత్రి సవితమ్మ తెలిపారు శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం శ్యాపురం గ్రామం వద్ద గోపాల స్వామి గుడికి వెళ్లే రహదారిలో నిర్మిస్తున్న సిసి రోడ్లను పరిశీలించిన మంత్రి సవిత అనంతరం కంబాల పల్లి గ్రామంలో 80 లక్షల తో నిర్మిస్తున్న సీసీ రోడ్డు మరియు శ్మశానానికి వెళ్లే రహదారిలో కల్వర్టు నిర్మాణ పనులని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన మంత్రి సవితమ్మ.గ్రామంలో రోడ్డు, కల్వర్టు సమస్యలను పరిష్కరించినందుకు మంత్రి సవితమ్మ కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఏ గ్రామంలో కూడా అభివృద్ధి అన్నది కనిపించలేదన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకనే గ్రామాలకు మహర్దశ వచ్చిందని రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొస్తామని మంత్రి తెలిపారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ లేదని నాణ్యతమైన నిర్మాణం జరగాలని కాంట్రాక్టర్లకు తెలియజేసిన మంత్రి సవిత ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రహదారి భద్రతా మాసత్సవాలు



తనకల్లు (కదిలించే వార్త) జనవరి 22: రహదారి భద్రతా అవగాహన కార్యక్రమం లో భాగంగా ఈ రోజు తనకల్లు లో రవాణా మరియు పోలీస్ వారి ఆధ్వర్యంలో వాహన డ్రైవర్స్, యజమానులు మరియు ప్రజలకు రహదారి భద్రత పైన అవగాహన కల్పంచడమైనది. తనకల్లు గోపి మాట్లాడుతూ వయస్సు నిండని పిల్లలతో వాహనాలు నడిపకంచరాదు. తలిదండ్రులు బాధ్యత గా ప్రవర్తిస్తే బాగుంటుంది అన్నారు. వరప్రసాద్ మాట్లాడుతూ 18 సంవత్సరము లు నిండినవారు మాత్రమే లైసెన్స్ తీసుకో దానికి అర్హులు అన్నారు అలాగే మోటార్ సైకిల్ నడిపే వారు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. స్పీడ్ గా వాహనాన్ని నడపరాదు అలాగే వాహనం పైన సరైన అవగాహన లేకుండా నడిపి ప్రమాదాలను కొని తెచ్చుకోరాదన్నారు. ఆటో లలో పరిమితి కి మించి ప్రయానీకులను తీసుకు వెళ్ళరాదన్నారు. రహదారి సూచనలు పాటించా లని ప్రమాదలు నీవరించాలని పిలుపునిచ్చారు. సుమారు 150 మంది డ్రైవర్స్, వాహనం యాజమాన్యం మరియు ప్రజలు పాల్గొన్నారు.అందరికి కరపత్రం పంపిణి చేశారు.



## ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసాగా ఉన్నారు

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి
### 5మందికి 4లక్షల 2300 రూపాయల చెక్కుల పంపిణీ
### ఆరోగ్యశ్రీ వర్తించని వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందుతోంది



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జనవరి 22: ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసాగా నిలుస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని 5మందికి 4లక్షల 2300 రూపాయల చెక్కుల పంపిణీ చేశారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వీరికి చెక్కులు అందజేశారు. రంగస్వామి నగర్ కు చెందిన కట్టుబడి అల్లిపీరా 99వేల 94రూపాయలు, మున్నానగర్ కు చెందిన జఫ్పార్ బాషాకు 30వేలు, సుభాష్ రోడ్డుకు చెందిన రుద్రవరం శేషమ్మకు లక్షా 9వేల 253రూపాయలు, నీరుగంటి వీధికి చెందిన రాయుడు 62వేల 38రూపాయలు, 6వ రోడ్డుకు చెందిన వడ్డే పవన్ కుమార్ కు లక్షా వెయ్యి 977రూపాయలు చొప్పుల సీఎంఆర్ఎఫ్ కింద అందింది. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తోందన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నారని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనంతపురం విషయంలో ఎప్పుడు సాయం అడిగినా కాదనకుండా స్పందిస్తున్నారని.. ఆయనకు నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేకంగా ధన్యవాదాలు చెబుతున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సైపుధిన్, టిడిపి నాయకుడు గోపాల్ గౌడ్, రాయలసీమ బలిజ సంఘం యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ములకలేడులో గ్రామ జాతరకు హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు



అనంతపురం జిల్లా, (కదిలించే వార్త) జనవరి 22: కళ్యాణదుర్గం నియోజకవర్గం, శెట్టూరు మండలం, ములకలేడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు గ్రామ జాతరకు హాజరై పార్టీ కుటుంబ సభ్యులు ఇచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణదుర్గం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య, కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాదినేని ఉమామహేశ్వర నాయుడు, మరియు నాయకులు కార్యకర్తల పాల్గొన్నారు.

## ఈనెల 20 నుంచి 31వ తేదీ వరకు పశు ఆరోగ్య శిభిరాలు.

### పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి..
### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి, (కదిలించే వార్త) జనవరి 22: జిల్లా వ్యాప్తంగా ఈనెల 20వ తేదీ నుండి 31 వ తేదీ వరకు నిర్వహించే పశు ఆరోగ్య శిభిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు పశుసంవర్ధకశాఖ ఆద్వర్యంలో నిర్వహించే పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుతవం పశు పోషకులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ తగినన్ని నిధులు కేటాయిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునిస్తుందన్నారు. ఈ క్రమంలో పశువుల ఆరోగ్యానికి ఉత్పాధకను పెంచడానికి, వ్యాధులను నియంత్రించడానికి, పశుపోషణ ఖర్చు తగ్గించడానికి అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. పశు ఆరోగ్య శిబిరాల నిర్వహణకు జరిగిందన్నార 32 మండలాల్లో మండలానికి రెండు టీములు చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క టీములో ఒక పశు వైద్యుడు, ఒక పారా వెటరినరీ సిబ్బంది, పశువైద్య సహాయకులు ఇంకా గోపాలామిత్రులు వుంటారన్నారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ జెడి శుభ దాస్ మాట్లాడుతూ ఈ పశు ఆరోగ్య శిభిరాల్లో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు త్రాగించడం, అదేవిదంగా లేగదూడలకు, పాడి పశువులకు కూడా నట్టల నివారణ మందులు త్రాగించడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా అనారోగ్యంగా వున్న పశువులకు చికిత్స చేస్తాము, గర్భకోశ వ్యాధులకు, ఎదకురాని పశువులకు, తిరగపొర్లు పశువులకు పరీక్ష చేసి చికిత్స అందజేస్తున్నామన్నారు. ఈ క్యాంపుల గురించి రైతుల్లో అవగాహన కలిగించడానికి పోస్టర్లు, కరపత్రాలు ఏర్పాటు చేయడమైనదన్నారు. కాబట్టి జిల్లాలో గల రైతు సోదరులందరు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఉపయోగించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పెనుకొండ ఇస్తిమా ఏర్పాట్లును పరిశీలించిన మంత్రి సవిత .



పెనుగొండ (కదిలించే వార్త) జనవరి 22: పెనుకొండ : ఫిబ్రవరి నెలలో 5,6 తేదీ లలో సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణ కేంద్రంలో జరిగే ఇస్తిమా ఏర్పాట్లను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పట్టణ మైనారిటీ నాయకులుతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రెండు రోజుల పాటు పెనుకొండ లో అత్యంత పవిత్రంగా, భక్తి శ్రద్దలతో జరిగే ఇస్తిమా కార్యక్రమానికి దాదాపు వేలాది మంది రానున్నారన్నారు. దైవభక్తి, క్రమశిక్షణ, శ్రమతో ఏర్పాట్లు చేయడంతో పాటు ఆరోగ్య శిబిరాలు, ఎక్కడా ఎటువంటి లోటు పాట్లు, కొరత లేకుండా సమన్వయంతో కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని .ప్రపంచ మానవాళికి శాంతి కలగాలని,ఇస్తిమాలో పాల్గొనే ప్రతి ఒక్కరికీ అల్లా దేవుడి కరుణా కటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధికారులు కుటుంబాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అనంతపురం నగరంలో ఘనంగా ప్రారంభమైన డాకు మహారాజ్ విజయోత్సవ సంబరాలు

### విజయోత్సవ వేడుకకు హాజరైన మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేలు



అనంతపురం (కదిలించే వార్త) జనవరి 22: పెద్ద ఎత్తున హాజరైన నందమూరి అభిమానులు డైరక్టర్ బాబి ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కి ప్రత్యేకంగా పరిచయం చేసిన నందమూరి బాలకృష్ణ.

## అవసరమైన అన్ని ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయండి.

### మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం, నగర పాలక సంస్థ, (కదిలించే వార్త) జనవరి 22: నగరంలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఎక్కడా చీకట్లు కనిపించకూడదని నగర మేయర్ మహమ్మద్ వసీం అధికారులను ఆదేశించారు.నూతనంగా కొనుగోలు చేసిన వీధి దీపాలు, పుష్ కార్ట్స్ లను మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య,కొగటం విజయ భాస్కర్ రెడ్డి,కమీషనర్ మల్లికార్జున రెడ్డి లతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ రూ.30 లక్షల వ్యయంతో 682 వీధిలైట్లు,రూ.10 లక్షలు వెచ్చించి 47 పుష్ కార్ట్స్ లను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. నగరంలోని అన్ని డివిజన్లలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు కోరిన ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించామన్నారు.అదే విధంగా నగరంలో పారిశుద్ధ్య మెరుగుకు నూతనంగా 47 పుష్ కార్ట్స్ లను అందుబాటులోకి తీసుకు వచ్చామని,వీటి ఏర్పాటు ద్వారా ఇంటింటి చెత్త సేకరణ సులభతరమవుతుందని



పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ పాలకవర్గం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సైపుల్లా బేగ్,అభూసాలేహా,బాలాంజనేయులు,శేఖర్ బాబు,ఈఈ షాకిర్ హుస్సేన్,డిఈ ద్రాక్షాయణి,ఏఈ సాయినాథ్‌బాబు,వైసీపీ నాయకులు దాదూ,రవీంద్ర రెడ్డి,రవి,కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

## కదిలించే వార్త, దావోస్, జనవరి 22 : సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తో జెసి పవన్ రెడ్డి దావోస్ లో మాటామంతి







## బంగారం తాకట్టు పెట్టి లోన్ తీసుకోవాలా? లేటెస్ట్ వడ్డీ రేట్లు ఇవే.. ఏ బ్యాంకులో ఎంతంటే?

అత్యంత వేగంగా, తక్కువ వడ్డీకే వచ్చే రుణాలు విభాగంలో గోల్డ్ లోన్ ముందు వరుసలో ఉంటుంది. బ్యాంకులు గోల్డ్ లోన్ ఇచ్చేందుకు మొగ్గు చూపుతుంటాయి. బంగారం తనఖా పెడుతుండడంతో వేగంగా లోన్ ఇస్తాయి. అయితే మరి ఏ బ్యాంకులో వడ్డీ రేట్లు ఎంతెంత ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.బంగారం తాకట్టు పెట్టి లోన్ తీసుకోవడం అనేది మన దేశంలో ఒక సాధారణ విషయం. బంగారం రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయి. పర్సనల్ లోన్, హోమ్ లోన్, వెహికల్ లోన్ వంటివి ఇచ్చేందుకు క్రెడిట్ స్కోర్, రుణ గ్రహీత తిరిగి చెల్లించే సామర్థ్యం పరిశీలిస్తాయి. కానీ, బంగారు రుణాలపై మాత్రం అవేవీ ఉండవు. గోల్డ్ లోన్ విషయంలో కొన్ని బ్యాంకులు నిమిషాల వ్యవధిలోనే అందిస్తుంటాయి. రుణాలన్నింటిలోనూ బంగారంపై లోన్ తీసుకోవడం చాలా సులభమని చెప్పాలి. అయితే, ఏ బ్యాంకులో తక్కువ వడ్డీ రేట్లు ఉన్నాయో చూసి తీసుకోవడం ద్వారా అదనపు భారాన్ని తగ్గించుకోవచ్చు.తమ ఆస్తులు విక్రయించకుండే అత్యవసరంగా లోన్ కావాలనుకునే వారికి బంగారం రుణాలు సరైన ఎంపికగా చెప్పవచ్చు. గోల్డ్ లోన్స్ అనేవి సెక్యూర్డ్ లోన్స్. బంగారు నగలు, కాయిన్స్ బ్యాంక్ వద్ద తనఖా పెడతాం కాబట్టి ఈ రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకొస్తుంటాయి. స్వల్పకాలిక అవసరాల కోసం వీటిని తీసుకుంటుంటారు. లోన్ కాల వ్యవధి వరకు బ్యాంకుల వద్ద బంగారం తనఖా ఉంటుంది. లోన్ మొత్తం తిరిగి చెల్లించాక బంగారం ఇస్తారు. అప్పటి వరకు వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. అయితే అన్ని రకాల బంగారాన్ని తనఖా పెట్టుకోరని గుర్తుంచుకోవాలి. చాలా బ్యాంకులు బంగారు నగలనే తీసుకుంటాయి. 18 క్యారెట్లు, 22 క్యారెట్లు వంటి వాటి స్వచ్ఛతను బట్టి లోన్ ఇస్తుంటాయి.

**బంగారు రుణాల వడ్డీ రేట్లు ఏ బ్యాంకులో ఎంత**

కోటక్ మహీంద్రా బ్యాంకులో నెలకు 0.88 శాతం వడ్డీ రేటు ఉంది. ప్రాసెసింగ్ ఫీ 2 శాతం వరకు ఉంటుంది.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో వార్షిక వడ్డీ రేటు 8.40 శాతం నుంచి 9.50 శాతం మధ్య ఉంది.

యూకో బ్యాంక్ 8.50 శాతం వార్షిక వడ్డీ, రూ.250 నుంచి రూ.5000 వరకు ప్రాసెసింగ్ ఫీ ఉంటుంది.

ఇండియన్ బ్యాంకులో 8.80 శాతం నుంచి 9 శాతం వడ్డీ ఉంది.

ఫెడరల్ బ్యాంకులో 8.99 శాతం నుంచి వార్షిక వడ్డీ మొదలవుతుంది.

కెనరా బ్యాంకులో వడ్డీ రేట్లు 8.99 శాతం నుంచి ప్రారంభమవుతున్నాయి.

ఎస్‌బీఐ బ్యాంకులో 9 శాతం నుంచి వడ్డీ మొదలవుతుండగా 0.50 శాతం ఛార్జీలు ఉంటాయి.

బ్యాంక్ ఆఫ్ బరోడాలో 9.15 శాతం వడ్డీ ఉంది.

ఐసీఐసీఐ బ్యాంకులో 9.25 శాతం నుంచి 18 శాతంగా వడ్డీ ఉండగా 2 శాతం ప్రాసెసింగ్ ఫీ ఉంటుంది.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో 9.30 శాతం వడ్డీ ఉంది.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో 9.30 శాతం నుంచి 17.86 శాతం వరకు వడ్డీ ఉంది. 1 శాతం ప్రాసెసింగ్ ఫీజు

పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకులో 9.35 శాతం వడ్డీ ఉంది.

ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో 9.50 శాతం నుంచి 24 శాతం వరకు ఉంటుంది.

యూనియన్ బ్యాంకులో 9.95 శాతం వడ్డీ ఉంది.

ఇండస్ ఇండ్ బ్యాంకులో 10.35 శాతం నుంచి 17.05 శాతం వరకు ఉంటుంది.

బంధన్ బ్యాంకులో 10.50 శాతం నుంచి 19.45 శాతం వడ్డీ ఉంటుంది.

కరూర్ వైశ్యా బ్యాంకులో 10.65 శాతంగా ఉంది.

యాక్సిస్ బ్యాంకులో 17 శాతం వడ్డీ ఉంది.

ముత్తూట్ ఫైనాన్స్ సంస్థలో 22 శాతం వడ్డీ ఉంటుంది.

## ఓలాకు ఊహించని షాక్.. సెబీ వార్నింగ్.. 5 శాతం పడిపోయిన స్టాక్!

నిబంధనలు ఉల్లంఘించినట్లు పేర్కొంటూ ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ సంస్థకి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ వార్నింగ్ లెటర్ పంపించింది.

# ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రిలో ఐయూఐ సేవలు

### ఇక అందుబాటులో సంతానసాఫల్య చికిత్సలు

### ఘనంగా ప్రారంభించిన డాక్టర్ నిర్మలా రాజారామ్

హైదరాబాద్, (కదిలించే వార్త) జనవరి 22: హైదరాబాద్, జనవరి 22 నగరంలోని ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రితో సంతాన సాఫల్య చికిత్సలు ప్రారంభమయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ఆస్పత్రి ప్రాంగణంలో ఐయూఐ (ఇంట్రా యుటెరెన్ ఇన్‌సెమినేషన్) సేవలను దక్షిణ మధ్య రైల్వే



ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీమతి నిర్మలా రాజారామ్ ప్రారంభించారు. పలు రకాల కారణాల వల్ల ఇటీవలి కాలంలో చాలామందికి పిల్లలు పుట్టక ఇబ్బంది పడుతున్నారని, సహజమైన పద్ధతులలో పిల్లలు కలగనప్పుడు ఇలాంటి సంతాన సాఫల్య చికిత్సా పద్ధతులను ఆశ్రయించడం మంచిదని డాక్టర్ నిర్మలా రాజారామ్ సూచించారు. ఐయూఐ అనేది వాటిలో అత్యంత సురక్షితమైన పద్ధతని, ఈ సేవలను ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ప్రారంభించడం ఎంతో ముదావహమని ఆమె అన్నారు. అందరికీ అందుబాటులో ఉండే ఈ ఆస్పత్రిలో ఈ తరహా




సేవలు అందించడం వల్ల సంతానరాహిత్యం అనే సమస్య చాలావరకు తగ్గుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో ఐయూఐ సేవలను అత్యంత నాణ్యంగా అందించేందుకు వీరు ఏర్పాటుచేసిన ల్యాబ్, ఇక్కడి నిపుణులు ఉపయుక్తంగా ఉంటారని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి గైనకాలజీ విభాగాధిపతి, సీనియర్ కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ పి.తనూజ మాట్లాడుతూ, "ప్రస్తుత కాలంలో సుమారు 5-15% మందికి సహజంగా గర్భధారణ జరగడం లేదు. ముఖ్యంగా ఆలస్యంగా పెళ్లిళ్లు కావడం, జీవనశైలి సమస్యలు, మహిళల్లో పీసీఓడీ లాంటి ఇబ్బందులు ఇందుకు కారణం అవుతున్నాయి. గడిచిన పదేళ్లుగా ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రిలో సాధారణ ప్రసవాలు, సిజేరియన్లు, ఫైబ్రాయిడ్ల తొలగింపు, హిస్టరెక్టమీ లాంటి అన్ని రకాల సేవలను అందిస్తున్నాం. తాజాగా మా ఆస్పత్రిలో ఐయూఐ సేవలను కూడా ప్రారంభించాం. పురుషులు లేదా మహిళలు ఇద్దరిలో ఏ ఒక్కరికి సమస్య ఉన్నా వారికి సహజ పద్ధతిలో గర్భధారణ సాధ్యం కాదు. అలాంటప్పుడు ముందుగా పురుషుల నుంచి వీర్యం సేకరించి దాన్ని శుభ్రపరిచిన అనంతరం గర్భసంచిలో ప్రవేశపెడతాం. నాణ్యమైన వీర్యకణాలను అలా ప్రవేశపెట్టడం వల్ల గర్భధారణ సులభం అవుతుంది. గర్భాశయ ముఖద్వారం (సెర్విక్స్)లో సమస్య ఉన్నవారికి కూడా ఈ తరహా పద్ధతి వల్ల గర్భం ధరించడం సాధ్యమవుతుంది. మా వద్ద నిపుణులైన ఎంబ్రియాలజిస్టులు, అత్యాధునిక సదుపాయాలతో కూడిన ల్యాబ్ కూడా ఏర్పాటు చేయడంతో ఐయూఐ సేవలు అత్యంత నాణ్యతతో అందుతాయని చెప్పగలం. డాక్టర్ నిర్మలా రాజారామ్




కూడా మా ల్యాబ్‌ను సందర్శించి అభినందించారు. అందుకు ఆమెకు ధన్యవాదాలు" అని తెలిపారు.







# జుకర్‌బర్గ్ చేతికి అరుదైన వాచ్: ధర అన్ని కోట్లా?

ప్రపంచ ధనవంతులలో ఒకరు, మెటా సీఈఓ 'మార్క్ జుకర్‌బర్గ్' ఇటీవల ఓ ఖరీదైన, అరుదైన వాచ్ కట్టుకుని కనిపించారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఈ వాచ్ గురించి నెటిజన్లు ఆరా తీస్తున్నారు.మార్క్ జుకర్‌బర్గ్ కట్టుకున్న వాచ్ గ్రూబెల్ ఫోర్సే 'హ్యాండ్ మేడ్ 1'. దీని ధర 9,00,000 డాలర్లు. అంటే భారతీయ కరెన్సీ ప్రకారం ఇది రూ. 7 కోట్ల కంటే ఎక్కువ. ఇది చూడటానికి చాలా ప్రత్యేకంగా కనిపిస్తుంది. ఈ వాచ్ ధర కోట్లలో ఉండటం వల్ల దీనిని కొనుగోలు చేసేవారి సంఖ్య తక్కువగా ఉంటుంది. అయితే ఈ వాచ్ కలిగిన కుబేరుల జాబితాలో జుకర్‌బర్గ్ ఒకరు.

**గ్రూబెల్ ఫోర్సే 'హ్యాండ్ మేడ్ 1' వాచ్**

'హ్యాండ్ మేడ్ 1' అనేది విలాసవంతమైన, ఖరీదైన వాచ్‌ల జాబితాలో ఒకటి. దీనిని ప్రఖ్యాత స్విస్ వాచ్‌మేకర్ గ్రూబెల్ ఫోర్సే ఎస్ఏ ఉత్పత్తి చేసింది. ఇవి చాలా అరుదైన వాచ్‌లు. ఎందుకంటే కంపెనీ కూడా వీటిని తక్కువ సంఖ్యలో (ఏడాదికి రెండు లేదా మూడు) మాత్రమే ఉత్పత్తి చేస్తుంది.మార్క్ జుకర్‌బర్గ్ ఖరీదైన వాచ్‌లు కట్టుకుని కనిపించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఈయన పటెక్ ఫిలిప్, ఎఫ్‌పీ జర్న్ వంటి బ్రాండ్ వాచ్‌లను కట్టుకుని కనిపించారు. కాగా ఇప్పుడు గ్రూబెల్ ఫోర్సే 'హ్యాండ్ మేడ్ 1' వాచ్‌తో కనిపించారు. ప్రస్తుతం ఫేస్‌బుక్ సీఈఓ ధరించిన వాచ్ మీద పలువురు తమదైన రీతిలో కామెంట్స్ చేస్తున్నారు.మార్క్ జుకర్‌బర్గ్ ఖరీదైన గడియారాన్ని కట్టుకోవడం వెనుక ఏమైనా ఆలోచన ఉందా? అని ఒకరు అన్నారు. ఫేస్‌బుక్ సత్యం, వాస్తవాలపై దృష్టి పెట్టాలని మరొకరు పేర్కొన్నారు. ఈ వాచ్ ఖరీదు చాలామంది ఇళ్ల ఖరీదు కంటే ఎక్కువ అని ఇంకొకరు అన్నారు. ఇలా నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపించారు.వాచ్‌ల మీద అమితాసక్తి కలిగిన మార్క్ జుకర్‌బర్గ్.. అనంత్ అంబానీ రాధికా మర్చంట్‌ల వివాహానికి హాజరైనప్పుడు కూడా వాచ్‌ల ప్రస్తావన వచ్చింది. జుకర్‌బర్గ్ భార్య ప్రిసిల్లా చాన్, అనంత్ ధరించిన విలాసవంతమైన గడియారాన్ని మెచ్చుకోవడానికి సంబంధించిన వీడియో కూడా నెట్టింట్లో వైరల్ అయింది.

**అనంత్ అంబానీ వాచ్**






ముకేశ్ అంబానీ తనయుడు.. అనంత్ అంబానీ ఇటీవల రూ. 22 కోట్ల విలువైన వాచ్ కట్టుకుని కనిపించారు. ఆ వాచ్ ది రిచర్డ్ మిల్లే RM 52-04 స్కల్ బ్లూ సఫైర్ అని తెలుస్తోంది. ప్రపంచంలోనే అత్యంత అరుదైన వాచీలలో ఇది ఒకటి. ఇలాంటివి ప్రపంచంలో కేవలం మూడు మాత్రమే ఉన్నాయని సమాచారం. ఈ వాచ్ రష్యా అధ్యక్షుడు 'వ్లాదిమిర్ పుతిన్' ప్రెస్ సెక్రటరీ 'డిమిత్రి పెస్కోవ్' వద్ద కూడా ఉన్నట్లు తెలుస్తోంది. రిచర్డ్ మిల్లే %=వీ% 52-04 బ్లూ సఫైర్ ఒకే పీస్‌తో తయారు చేశారు. ఇది చూడటానికి చాలా ప్రత్యేకంగా కనిపిస్తుంది.

# పేదలకు ఇళ్లు కట్టిస్తామని వైసీపీ ప్రభుత్వం మోసం చేసింది

### మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం

### 35వ డివిజన్, మంగళవారి కాలనీలో

### మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమం

### ఇంటి కోసం పేదలు డబ్బు చెల్లిస్తే.. అతీగతి లేదు

### అధైర్య పడవద్దు.. ప్రతి ఒక్కరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామన్న దగ్గుపాటి

అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జనవరి 22: పేద ప్రజలకు ఇళ్లు కట్టిస్తామని వారితో డబ్బు తీసుకుని వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలోని 35వ డివిజన్ లో ఆయన మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ రాజారావు, మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులతో కలసి ఉదయం 7గంటల నుంచే మంగళవారి కాలనీలో ఇంటింటికీ వెళ్తూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రధానంగా డ్రైనేజీ, వీధి లైట్లు, విద్యుత్ పోల్స్ సరిగా లేకపోవడాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వాటిపై సంబంధిత అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలిచ్చారు. తాము గత ప్రభుత్వంలో ఇంటి కోసం 25వేల వరకు డబ్బు చెల్లించామని.. అయితే ఇప్పటి వరకు అతీగతీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో అన్ని వ్యవస్థల్ని నాశనం చేయడమే కాకుండా.. ఇలా ప్రజల్ని కూడా మోసం చేశారన్నారు. ఎంతో ఆశతో పేదలు ఇంటికి కోసం డబ్బు చెల్లిస్తే.. అసలు అవి ఏమయ్యాయో కూడా చెప్పలేని దుస్థితి ఉందన్నారు. అసలు ఎవరికి ఎక్కడ ఇళ్లు మంజూరైందో కూడా చెప్పలేని దుస్థితి ఉందన్నారు. అందుకే ఇళ్లు లేని





ప్రతి ఒక్కరికీ నూతనంగా ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం తీస్నుంటుందన్నారు. మరోసారి దీని సమగ్రంగా సర్వే చేయించి



వివరాలు తెలుసుకుంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్ నాయుడు, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ మృతితో అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సైపుద్దిన్, మహిళా నాయకురాలు చరిత, టిడిపి నాయకులు వన్నూరప్ప, వెంకటేశ్వర రెడ్డి, ఓంకార్ రెడ్డి, ధరూర్ ఓబుల్ నాయుడు, ఈడిగ నాగభూషణం, మాజీ ఎంపిపి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఎమ్మెల్యే కార్యాలయాలు మార్చడం ఏమిటి

## -విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు




విజయనగరం : ప్రభుత్వం నిర్వీర్యమైపోయి.. శాసనసభ్యురాలు వెళ్లి కార్యాలయాల పేర్లు మారుస్తున్నారు... కార్యాలయాలు మారుస్తున్నారని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు విమర్శించారు. మంగళవారం తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేపాడ మండలం బానాది గ్రామ సచివాలయం నిర్మాణం చేశామని కార్యకలాపాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పడు కార్యకర్తలు ఇష్టాను సారంగా ఏలాంటి ఉత్తర్వులు లేకుండా వేరో చోటకు మార్పు చేస్తున్నారన్నారు. బాధ్యతా యుతమైన శాసనసభ్యురాలు గ్రామ సచివాలయంలోని సామాగ్రిని తీసుకు వెళ్లి వేరే చోటకు ఏలాంటి అనుమతి లేకుండా పెట్టారన్నారు. జిల్లా కలెక్టర్ ని అడిగితే మాకు తెలియదని చెబుతున్నారని తెలిపారు.ప్రభుత్వ ప్రజల ఆస్తులు... దీని కాపాడుకోవడం అందరి బాధ్యతన్నారు. ఆ గ్రామ మహిళా సర్పంచిని అక్కడ టీడీపీ నాయకులు అంగీకరించ లేకపోతున్నారన్నారు. తిరిగి సామాగ్రిని సచివాలయం లో పెట్టకపోతే ఉద్యమిస్తూ.. గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేస్తామన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాలనసరిగా సాగుతుందా అని అనుమానం కలుగుతుందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేక గ్రామాలలో తిరగలేకపోతున్నారని తెలిపారు. శాసనసభ్యులు జిల్లా పరిషత్ సమావేశాలకు హాజరు కావడం లేదన్నారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు జెడ్.పి.టి.సి.అప్పారావు, నాయకులు వేచలపు చిన రామునాయుడు, నెక్కలి నాయుడు బాబు, బానాది గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు

# పౌండేషన్ పాఠశాలల ప్రతిపాదన విరమించుకోవాలి



చీపురుపల్లి : పౌండేషన్ పాఠశాలల ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోవాలని యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్ఈఓ మంకు బూసినాయుడు, నోడల్ హెచ్ఎమ్ మద్దిల శ్రీనివాసరావులకు యూటీఎఫ్ నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఉన్నత పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీష్ రెండు మీడియంలు అమలు చేసి, ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి తగ్గించాలన్నారు. ప్రతి గ్రామ పంచాయితీకి ఒక మోడల్ ప్రాథమిక పాఠశాల ఉండాలని, మిగిలిన పాఠశాలల్లో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించాలన్నారు. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో 1 నుంచి 5 తరగతులు ఉండాలని, పౌండేషన్ పాఠశాలల ప్రతిపాదన విరమించుకోవాలన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలను సబ్జెక్టు టీచర్లు ను నియమించి బలోపేతం చేయాలన్న డిమాండ్లతో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసన అనంతరం ఎం ఈ ఓ కు వినతిపత్రం యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు మీసాల అప్పలనాయుడు, మండల శాఖ అధ్యక్షులు నడిపేన బలరాం, సహాధ్యక్షులు చింత రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి దువ్వాడ కృష్ణమూర్తి అందజేశారు. నిరసనలో సంఘం కార్యవర్గ సభ్యులు నాగులపల్లి శంకరరావు, మాతా తిరుపతిరావు, జి ఆర్ కె ఎస్ రాజు, ముంగంటి నాగేశ్వరరావు, పిళ్ళా బంగారు నాయుడు, జి.చంద్రమౌళీశ్వరరావు, కేఎల్ నర్సింహారావు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 10నుంచి గుర్లలో ఫైలేరియా మాత్రల పంపిణీ

## శతశాతం పంపిణీ జరగాలి : కలెక్టర్ అంబేద్కర్





విజయనగరం, : ఫైలేరియా నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 10 నుంచి 15 రోజులపాటు గుర్ల మండలంలో డిఇసి, ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ శతశాతం జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. మైక్రో ఫైలేరియా కేసుల సంఖ్య గుర్ల మండలంలో ఎక్కువగా బయటపడటంతో, ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఆ మండలంలో చేపడుతున్నట్లు తెలిపారు.గుర్ల మండలంలో చేపట్టాల్సిన సామూహిక ఫైలేరియా మాత్రల మ్రింగించే (ఎండిఏ) కార్యక్రమంపై కలెక్టరేట్లో మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గుర్ల మండలంలో సుమారు 16వేల ఇళ్లు ఉన్నాయని, ప్రతీ ఇంటికీ ఫైలేరియా వ్యాధిపై ముద్రించిన స్టిక్కర్లను, కరపత్రాలను పంపిణీ చేయాలని సూచించారు. ఆలాగే మండలంలో ఉన్న సుమారు 67వేల జనాభాలో, రెండేళ్ల లోపు పిల్లలు, గర్భిణులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు మినహా ప్రతీఒక్కరిచేతా డిఇసి, ఆల్బెండజోల్ మాత్రలను మ్రింగించే విధంగా ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. దీనికోసం ముందుగానే మండలంలో విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రతీఒక్కరిచేతా మాత్రలను మ్రింగించి, వివరాలను నమోదు చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, సచివాలయ, వైద్యారోగ్యశాఖ సిబ్బంది ద్వారా ఇంటింటికీ మాత్రల పంపిణీ జరగాలని చెప్పారు. పాఠశాలల్లో ప్రత్యేక శిబిరాల ద్వారా పిల్లలందరిచేతా మాత్రలను మ్రింగించాలన్నారు. అలాగే మాత్రలు మ్రింగించే రోజు, ముందు జాగ్రత్త చర్యగా వైద్య సిబ్బంది సాయంత్రం వరకు అక్కడే ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ మాట్లాడుతూ, జిల్లానుంచి ఫైలేరియాను తరిమికొట్టేందుకు ప్రతీఒక్కరూ కృషి చేయాలని కోరారు. కేవలం గుర్ల మండలమే కాకుండా, జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఫైలేరియా వ్యాధి నిర్మూలపై దృష్టిపెట్టి, తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా పారిశుధ్యంపై దృష్టిపెట్టి, మురుగునీరు ఎక్కడా నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎంఅండ్హెచ్ఓ జీవనరాణి, డిసిహెచ్ఎస్ రాజ్యలక్ష్మి, డిటిఓ కె.రాణి, జిల్లా మలేరియా అధికారి మణి, డిఈఓ మాణిక్యం నాయుడు, సాంఘిక సంక్షేమాధికారి రామానందం, ఐసిడిఎస్ పిడి సుధారాణి, డిఆర్డిఏ ఏపిడి సావిత్రి పాల్గొన్నారు.

# వాహనచోదకులకు అవగాహన




విజయనగరం : రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా వాహనదారులకు రవాణాశాఖ ఆద్వర్యంలో భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. స్థానిక సంతకాల వంతెన వద్ద మంగళవారం ఈ కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా రోడ్డు వాహనచోదకులకు పలు భద్రతా నియమాలను వివరించారు. ప్రతీఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ను ధరించాలని కోరారు. భద్రతా నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని సూచించారు. ప్రతీఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, భద్రతా నియమాలపై అవగాహన కలిగిఉండాలని చెప్పారు. కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప రవాణా కమిషనర్ డి.మణికుమార్, ఆర్టిఓ జి.విమల, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం.మురళీకృష్ణ, యు.దుర్గాప్రసాద్, పి.శివరాంగోపాల్, కె.రవిశంకర్ ప్రసాద్, ఎం.ఉష, కానిస్టేబుళ్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మార్చి నాటికి ఓడిఎఫ్ ం జిల్లాగా తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్




విజయనగరం, :మార్చి నెలాఖరుకి జిల్లాను ఓడిఎఫ్ ం గా తీర్చిదిద్దాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. దీనికోసం మండలాల వారీగా ప్రణాళికను రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు. ఓడిఎఫ్ ం పై తమ ఛాంబర్లో మంగళవారం సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలోని ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలకు పలు ఆదేశాలను జారీ చేశారు. జిల్లాలోని 925 గ్రామ పంచాయితీల్లో ఇప్పటికే 74 గ్రామాలను ఓడిఎఫ్ ం గా తీర్చిదిద్దడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఈ గ్రామాల్లో శతశాతం కార్యకలాపాలు జరిగిలే చూడాలన్నారు. జిల్లాలోని మిగిలిన అన్ని గ్రామాలను దశలవారీగా ఓడిఎఫ్ ం మోడల్ విలేజ్గా మార్చేందుకు పటిష్టమైన కార్యాచరణ రూపొందించి, ఈ 70 రోజుల్లోనే అమలు చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితిలోనూ మార్చి నాటికి జిల్లాను శతశాతం ఓడిఎఫ్ ం గా రూపొందించాలని ఆదేశించారు. ఓడిఎఫ్ ం లో భాగంగా గ్రామంలోని అన్ని ఇళ్లలో మరుగుదొడ్లు ఉండాలని, వాటిని పూర్తిస్థాయిలో వినియోగించాలని చెప్పారు. అర్హత ఉండీ అవసరమైన వారికి వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేస్తామన్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, పంచాయితీ కార్యాలయాలు, ఇతర అన్ని ప్రభుత్వ భవనాల్లో మహిళలకు, పురుషులకు వేర్వేరుగా మరుగుదొడ్లు ఉండి, వాటిని వినియోగిస్తూ ఉండాలని చెప్పారు. అలాగే ఘన, ద్రవ వ్యర్థాల సమగ్ర నిర్వహణతోపాటు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కూడా ఉండాలని చెప్పారు. ఇవన్నీ పూర్తిస్థాయిలో ఉన్నప్పుడే ఓడిఎఫ్ ం గ్రామాలుగా ప్రకటించడం జరుగుతుందని చెప్పారు.జిల్లాలో 197 సామాజిక మరుగుదొడ్లు ఉన్నాయని, వీటికి అదనంగా 530 మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. వీటిలో ఇప్పటివరకు 83 పూర్తి అయ్యాయని, ప్రగతిలో ఉన్న 250 మరుగుదొడ్లను ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని ఆదేశించారు. మిగిలినవాటిని మార్చినాటికి పూర్తి చేయాలన్నారు. సామాజిక మరుగుదొడ్లు అవసరమైన చోట స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి మంజూరు చేస్తామని కలెక్టర్ చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కేంద్రం నుంచి డిపిఓ టి.వెంకటేశ్వరరావు, జెడ్పి సిఈఓ బివి సత్యనారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కవిత పాల్గొన్నారు.

# జనవరి నెలాఖరుకు రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేస్తాం

**ఉపాధి నిధులతో సాగునీటి కాల్వల మరమ్మత్తులకు ప్రయత్నిస్తాం**

**రెవిన్యూ అధికారులు ప్రభుత్వ ఆస్తులను కాపాడాలి**

**ప్రజా సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించాలి**

**వెనుకబడిన జిల్లా అనే ముద్రను పోగొడతాం**

**ప్రభుత్వ శాఖల సమీక్షలో జిల్లా ఇన్ ఛార్జి మంత్రి వంగలపూడి అనిత**

**జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు స్థలాలు గుర్తించాలి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

విజయనగరం, : జిల్లాపై వున్న వెనుకబాటుతనం ముద్రను చెరిపివేసే విధంగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు అధికారులంతా పూర్తిస్థాయిలో తమ వంతు సహకారం అందించాలని రాష్ట్ర హోం మంత్రి, జిల్లా ఇన్ ఛార్జి మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఇకపై యీ మాట వినబడకూడదని, జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు అంతా కష్టపడి పనిచేసి జిల్లాను ముందువరుసలో నిలిపేందుకు ప్రయత్నించాలన్నారు. జిల్లాలో పలు ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఇన్ ఛార్జి మంత్రి అనిత, జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లాకు చెందిన ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలతో కలసి మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సమీక్షించారు. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గుంతలు లేని రోడ్ల కార్యక్రమం, ఉపాధిహామీ మెటీరియల్ కాంపొనెంట్ నిధులతో చేపట్టిన పనులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న పనులు, రెవిన్యూ శాఖ ద్వారా భూసమస్యల పరిష్కారం తదితర అంశాలపై జిల్లా అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూసమస్యలపై వినతులు అందించేందుకు వచ్చే వారితో మండలస్థాయి అధికారులు గౌరవంగా ప్రవర్తించి వారి సమస్యలను సావధానంగా వినాలని కోరారు. క్షేత్రస్థాయిలో అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో అనుసరించే విధానాలు ప్రభుత్వ ప్రతిష్టను పెంచేవిగా వుండాలన్నారు. రోడ్లు భవనాల శాఖపై సమీక్ష సందర్భంగా ఆ శాఖ ఎస్.ఇ. కాంతిమతి వివరిస్తూ జిల్లాలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో గుంతలు లేని రహదారుల కార్యక్రమంలో మూడు విడతలుగా రూ.23.51 కోట్లతో జిల్లాలో 176 పనులు చేపట్టామన్నారు. ఇందులో 92 పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, మరో 84 పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ నెలాఖరుకు పనులన్నీ పూర్తిచేసేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. జనవరి నెలాఖరున జిల్లా వ్యాప్తంగా మరమ్మత్తులు పూర్తయిన రోడ్లన్నింటినీ ప్రారంభించే కార్యక్రమాన్ని చేపడతామని మంత్రి అనిత ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గుంతలు లేని రోడ్ల కార్యక్రమాన్ని చేపట్టిందని, సంక్రాంతి నాటికే రోడ్ల మరమ్మత్తులు పూర్తిచేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా గుంతలు లేని రహదారులు వుండకూడదని నిధులు మంజూరు చేశారని, అందువల్ల రోడ్లు భవనాల అధికారులు ఈ కార్యక్రమ ప్రాధాన్యతను గుర్తించి ముమ్మరంగా పనులు చేయించాలని కోరారు. జిల్లాలో ఎన్.డి.బి., సి.ఆర్.ఎఫ్. తదితర నిధులతో చేపట్టిన పనుల పరిస్థితిని కూడా మంత్రి తెలుసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరై నిధులు విడుదల కాక నిలిచిపోయిన పనుల వివరాలపై ఆరా తీశారు. గత ప్రభుత్వంలో మంజూరై నిధులు విడుదల కాక నిలిచిన పనులు రూ.70 కోట్ల మేరకు వుంటాయని ఎస్.ఇ. వివరించారు. యీ పనులకు నిధులు విడుదల చేయించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి వెల్లడించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న ఉపాధిహామీ మెటీరియల్ కాంపొనెంట్ పనులను పూర్తిచేసేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేయాలని ఆశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లాలో 3008 పనులను రూ.228 కోట్లతో మంజూరు చేశామని, వీటిలో 1066 పనులు పూర్తయినట్టు కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వివరించారు. దాదాపు 94 కిలోమీటర్ల సిసిరోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేయడం జరిగిందని, రూ.43 కోట్ల విలువైన పనులు పూర్తిచేశామన్నారు. ఈ పనులు పూర్తయిన వెంటనే మరో రూ.65 కోట్ల మేరకు పనులు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధంచేశామని కలెక్టర్ వివరించారు. మంత్రి అనిత మాట్లాడుతూ గత ఐదేళ్లలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం చేసేందుకు పనులు లేక నిర్వీర్యమైపోయిందన్నారు. గత ఐదేళ్లలో జరిగిన నష్టాన్ని పూడ్చే విధంగా రానున్న రోజుల్లో ముమ్మరంగా పనులు చేపట్టి పూర్తిచేసేలా సామర్ధ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. వందల కోట్లతో సిసిరోడ్లు, డ్రెయిన్లు వంటి మౌళిక వసతులు కల్పించే పనులను మంజూరు చేశామని అందువల్ల యీ శాఖ రానున్న రోజుల్లో మరింత క్రియాశీలకంగా పనిచేయాల్సి వుందన్నారు. గ్రామాల్లో సాగునీటి కాల్వలు, ఫీడర్ ఛానళ్ల మరమ్మత్తులకు ఉపాధిహామీ నిధులు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని రాజాం శాసనసభ్యుడు కోండ్రు మురళీమోహన్ సూచించారు. వచ్చే వేసవి సీజనులో యీ పనులు చేపడితే రైతాంగానికి ఎంతో ఉపయోగంగా వుంటుందన్నారు. ఉపాధిహామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో ఎస్.సి., ఎస్.టి. కుటుంబాలకు ఉపయోగపడేలా ఫిష్ పాండ్ల నిర్మాణం పెద్ద ఎత్తున చేపట్టి ఉపాధి కల్పించాలని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు సూచించారు. తోటల్లో ఫారం పాండ్ల తవ్వకం ద్వారా నీటినిల్వ కట్టడాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

**భూమిని గుర్తిస్తే పరిశ్రమల ఏర్పాటు చేయిస్తాం : మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో కనీసం 20 ఎకరాలకు తక్కువ లేకుండా తహశీల్దార్లు ప్రభుత్వ స్థలాన్ని గుర్తిస్తే ఆయా ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ప్రయత్నిస్తామని రాష్ట్ర చిన్న మధ్యతరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. ఆర్ అండ్ బి రోడ్లకు ఆనుకొని వున్న స్థలాలను గుర్తిస్తే పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతారని పేర్కొన్నారు. వీలైతే 20 నుంచి 40 ఎకరాల వరకు భూమిని గుర్తించాలని, దీనిపై తనకు ఈ నెలాఖరు నాటికి నివేదికలు అందజేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఫ్రీ హోల్డ్ చేసిన భూములు, రెవిన్యూ శాఖ ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చేపడుతున్న చర్యలపై జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వివరించారు. మ్యుటేషన్లపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి చెప్పారు. భోగాపురం మండలం రామచంద్రపేటలో ఇటీవల తనకు వచ్చిన ఫిర్యాదుపై వివరించగా దీనిని పరిష్కరించాలని కలెక్టర్ తహశీల్దార్ను ఆదేశించారు. రెవిన్యూ శాఖకు సంబంధించిన భూసమస్యలపై ప్రజల నుంచి ఫిర్యాదులు అధికంగా వస్తున్నందున తహశీల్దార్లు యీ అంశంలో చిత్తశుద్ధితో పనిచేసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ప్రతిష్టను పెంచేలా కృషిచేయాలని ఎం.పి కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు. సమావేశంలో విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి, ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్ పర్సన్ పాలవలస యశస్విని, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, ఆర్ అంబ్ బి ఎస్.ఇ. కాంతిమతి, పంచాయతీరాజ్ ఎస్.ఇ. శ్రీనివాస్, డ్వామా పి.డి. శారదాదేవి, ఆర్.డి.ఓలు కీర్తి, రామ్మోహనరావు, సత్యవాణి, డి.ఆర్.డి.ఏ పి.డి. కళ్యాణ చక్రవర్తి, కాలుష్య నియంత్రణ మండలి ఇ.ఇ. సరిత, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలను వేడుకలా నిర్వహిద్దాం

## భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

## యంత్రాంగం తరఫున పూర్తి సహకారం అందిస్తాం : జిల్లా కలెక్టర్









విశాఖపట్టణం (భీమిలి),: భీమిలి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం హైస్కూల్లో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వందేళ్ళ పూర్తి చేసుకున్న హైస్కూళ్లు అరుదుగా ఉంటాయని, వాటి సరసన భీమిలి హైస్కూల్ చేరడం గర్వకారణమని పేర్కొన్నారు. శతాబ్ది ఉత్సవాలను ఆశీర్వదిస్తూ, సావనీర్ కోసం ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక సందేశం పంపారని వెల్లడించారు. ఫిబ్రవరి 1, 2 తేదీల్లో రెండు రోజుల పాటు జరగబోయే ఈ కార్యక్రమానికి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించనున్నామని తెలిపారు. సమయాభావాన్ని దృష్టిలో ఉంచుకుని హైస్కూల్ సుందరీకరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులకు, పూర్వ విద్యార్థుల సంఘానికి సూచించారు. హైస్కూల్ లో టాయ్ లెట్లు, తరగతి గదులు, అసంపూర్తి భవనాల నిర్మాణం తదితర పనులకయ్యే నిధులను సమకూర్చడానికి తన మిత్రులు ముందుకు వచ్చారని, ఉత్సవాల సమయంలో ఆ పనులకు శంకుస్థాపన చేసి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘాన్ని విస్తృతం చేయడం ద్వారా అనేక అభివృద్ధి పనులు చేసుకోవచ్చని తెలిపారు. తాను విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు శ్రీకారం చుట్టిన ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సంఘం డేటా బేస్ లో ప్రస్తుతం 2 లక్షల మంది వివరాలు ఉన్నాయన్నారు. అనుకున్న సమయానికి పైలాన్ సహా ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని కోరారు.


**యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తాం : జిల్లా కలెక్టర్**

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందించి శతాబ్ది ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. స్థానిక అధికారులంతా పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా సూచించారు. పచ్చదనం పెంపుదలకు, పరిసరాల శుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సుందరీకరణ చేపట్టాలని, వచ్చే పది రోజుల్లో స్కూల్ రూపరేఖలు మారిపోవాలని అక్కడి అధికారులకు నిర్దేశించారు. భీమిలి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాల నిర్వహణ గురించి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవ తీసుకొని తనతో చర్చిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అందరూ సమన్వయంతో వ్యవహరించాలని, భీమిలి గర్వపడేలా ఏర్పాట్లు చేయాలని, విద్యా సంబంధిత ఫలితాలు మరిన్ని వచ్చేలా కృషి చేయాలని సూచించారు. పూర్తి స్థాయి సన్నద్ధతా ఏర్పాట్లపై కలెక్టరేట్లో సమీక్షా సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా భీమిలి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాల లోగోను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డి.ఈ.ఓ. ప్రేమ్ కుమార్, జోనల్ కమిషనర్ ప్రేమ ప్రసన్నవాణి, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు గాదు అప్పలనాయుడు, పార్వతీశం, షణ్ముఖరావు, లక్ష్మణరావు, పి.శ్రీనివాస్, బసవ కృష్ణమూర్తి, జెడ్పీటీసీ గాదు వెంకటప్పుడు, కార్పొరేటర్ అప్పలకొండ, గంటా నూకరాజు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం...

**అధికారులకు, ప్రజలకు పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**ఆటోలు, బస్సుల్లో చెత్త డబ్బాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచన**




విశాఖపట్టణం, :ఎన్నో అనర్థాలకు దారితీసే ప్లాస్టిక్ వినియోగానికి అందరూ దూరంగా ఉండాలని, విశాఖను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుదామని అధికారులు, ప్రజలు పరస్పర సహకారంతో పూర్తిస్థాయిలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ మహమ్మారి వల్ల కలిగే దుష్ప్రయోజనాలను గుర్తించాలని, దానికి దూరంగా ఉంటే కలిగే ప్రయోజనాలను తెలుసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రత్యామ్నాయ వస్తువల వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్లాస్టిక్ నిషేధం, ఇతర కార్యాచరణపై జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, డీసీపీ అజిత, ఇతర విభాగాల అధికారులతో కలిసి మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టేందుకు పాటించాల్సిన పద్ధతులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. 45 రోజుల కార్యాచరణలో భాగంగా ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపట్టామని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైల్వే స్టేషన్, బస్టాండు, పెద్దపెద్ద షాపింగ్ కాంప్లెక్సులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ఆసుపత్రులు, మద్యం దుకాణాలు, పర్యాటక ప్రాంతాలు తదితర చోట్ల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నిషేధించాలని, సంబంధిత సర్క్యులర్లను కింది స్థాయి కార్యాలయాలకు పంపించాలని జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా అంకిత భావంతో అందరూ వ్యవహరించాలని సూచించారు. ప్రజలు పెద్ద మనసుతో ఆలోచించాలని, ప్లాస్టిక్ వస్తువుల వినియోగానికి దూరంగా ఉండాలని, ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఆలయాల్లో, ఆలయ పరిసరాల్లో, పాఠశాలలు, మద్యం దుకాణాలు, సమీప ప్రాంతాల్లో ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా, విక్రయించకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని చెప్పారు. ఆటోలు, బస్సుల్లో చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విశాఖ డెయిరీ ఉత్పత్తుల ద్వారా విక్రయించే కవర్లను వినియోగదార్ల నుంచి మళ్లీ తిరిగి సేకరించాలని డెయిరీ అధికారులకు చెప్పారు. అవగాహన ద్వారా మార్పు తెచ్చేందుకు ప్రయత్నం చేయాలని, అప్పటికీ మార్పు రాకపోతే జరిమానాలు వేయాలని, కేసులు పెట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, డీసీపీ అజిత, జీవీఎంసీ సీఎంవో సురేశ్, జోనల్ కమిషనర్, నేవీ, పోలీసు, పరిశ్రమలు, విద్యాశాఖ, ఇతర వివిధ శాఖల అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం


# ఉచితాలతో అప్పుల ఊబిలోకి!


'ప్రజలకు స్వీట్ల మాదిరి ఉచితాలను పంచిపెడుతూ పోతే ఆధునిక భారత దేశం అంధకార యుగంలోకి జారిపోతుంది.. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్‌ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించలేం' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2022 జూలై 16న యూపీలో బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ వేను ప్రారంభిస్తూ హెచ్చరించారు. మోదీ దారిలో కేంద్రమంత్రులు కూడా ఉచితాలను విమర్శించారు. అయితే ఆ తర్వాత ఏడాదే మధ్యప్రదేశ్‌లో లాడ్లీ బెహనా పథకం క్రింద మహిళలకు నెలకు రూ. 1250 చొప్పున చెల్లిస్తామని, క్రమంగా దాన్ని రూ. 3వేల వరకు పెంచుతామని బీజేపీ ప్రకటించడంతో ఆ రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలోకి రాగలిగింది. ఈ పథకాన్ని 'గేమ్ ఛేంజర్'గా ఆ పార్టీ నేతలే అభివర్ణించారు. మధ్యప్రదేశ్‌లోనే కాదు, ఆ తర్వాత ప్రతి రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఉచితాల మీద ఉచితాలను ప్రకటిస్తూ ఎన్నికల్లో ప్రయోజనం పొందింది. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో కూడా లడ్కీ బెహన్ పథకం వల్ల బీజేపీకి పెద్ద ఎత్తున మహిళలు ఓట్లు వేశారు. ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కనీవినీ ఎరుగని స్థాయిలో ప్రకటిస్తున్న ఉచితాల హామీలను బట్టి చూస్తే ఈ పార్టీయేనా గతంలో ఉచితాలను వ్యతిరేకించింది అని ఆశ్చర్యం కలుగుతుంది. దేశ రాజకీయాల్లో ఈ ఉచితాల సంస్కృతి ఎంత పెనవేసుకుపోయింది అంటే ఆర్థిక వ్యవస్థపై దీని వల్ల తీవ్రమైన భారం పడుతుంది అని తెలిసినా ఏ రాజకీయ పార్టీ కూడా ఉచితాలను ప్రకటించేందుకు వెనుకాడడం లేదు. ఉచితాలను సమర్థంగా అమలు చేస్తే అధికారంలోకి తప్పకుండా రాగలుగుతాం అని ఆమ్ ఆద్మీ పార్టీ పలు ఎన్నికల్లో నిరూపించింది. మంచి నీరు, విద్యుత్, ఆరోగ్యం, విద్య, మహిళలకు బస్సు ప్రయాణం, వృద్ధులకు తీర్థ యాత్ర.. ఇలా ప్రతి రంగంలోనూ ఉచితాలను ప్రవేశపెట్టి అమలు చేయడం ద్వారా 2013 నుంచి ఇప్పటి వరకూ ఆప్‌కు ఎన్నికల్లో తిరుగులేకుండా పోతోంది. ఢిల్లీ మద్యం కేసులో అరెస్ట్ అయి జైలు నుంచి విడుదల అయిన తర్వాత ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరిన్ని ఉచితాలను ఎడా పెడా ప్రకటించారు. మహిళలకు ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన క్రింద నెలకు రూ. 2100 చొప్పున నగదు బదిలీ చేస్తామని, ఆలయాలు, గురుద్వారాల్లో పూజారులకు నెలకు రూ. 18వేల చొప్పున గౌరవ వేతనం చెల్లిస్తామని, ఆటోడ్రైవర్లకు, వారి కుటుంబ సభ్యులకు కూడా బీమా, వివాహాలు, స్కూలు యూనిఫారంల రూపంలో ఆర్థిక సహాయం అందిస్తామని, ఢిల్లీలో అద్దె గృహాలలో ఉన్న వారందరికీ ఉచిత విద్యుత్, నీరు సరఫరా చేస్తామని ఈ ఎన్నికల్లో ఆప్ అధినేత ప్రకటించి ప్రత్యర్థి పార్టీలను కూడా ఆత్మరక్షణలో పడేలా చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా గెలవాలనుకుంటున్న బీజేపీ తాను కూడా ఉచితాల వర్షాన్ని కురిపించింది. కేజ్రీవాల్ కంటే ఒక అడుగు ముందుకు వేసి మహిళలకు రూ. 2500 చొప్పున నెలకు చెల్లిస్తామని, గర్భిణీ స్త్రీలకు రూ. 21వేలతో పాటు ఆరు పోషకాహార కిట్లను పంచిపెడ్తామని బీజేపీ ప్రకటించింది. తమ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా ఇది కేవలం మొదటి భాగం మాత్రమే అనడాన్ని బట్టి కేజ్రీవాల్ ఆ పార్టీపై ఎంత ప్రభావం చూపుతున్నారో అర్థమవుతుంది. ఢిల్లీ మాత్రమే కాదు, ఇప్పుడు యావద్దేశమూ ఉచితాల బాటలో పయనిస్తోంది. 202425లో 9 రాష్ట్రాలు మహిళలకు నగదు బదిలీ క్రింద రూ. లక్ష కోట్లు ఖర్చు పెట్టాయని చట్టసభల పనితీరును అధ్యయనం చేసే పీఆర్ఎస్ పరిశోధనా సంస్థ వెల్లడించింది. రూ. 76 వేల కోట్ల ఢిల్లీ బడ్జెట్‌లో దాదాపు రూ. 15వేల కోట్లకు పైగా ఉచితాలకు, సబ్సిడీలకే ఖర్చవుతుందని, రూ. 8,159 కోట్ల మేరకు బడ్జెటరీ లోటు ఏర్పడుతుందని, పెద్ద ఎత్తున అప్పులు చేయక తప్పదని తెలిసి కూడా కేజ్రీవాల్ తిరిగి అధికారంలోకి రావడానికి ప్రజలకు హామీలను కురిపించక తప్పడం లేదు. జాతీయ చిన్నపొదుపు మొత్తాల నిధి నుంచి కూడా ఆప్ ప్రభుత్వం అప్పులు చేసి రోజువారీ ఖర్చులను భరించాల్సి వస్తోంది. కేంద్ర ఆర్థిక పరిస్థితి కూడా అంత దివ్యంగా ఏమీ లేదు. ఈ ఆర్థిక సంవత్సరాంతానికి మార్కెట్ అప్పులతో సహా కేంద్రం అప్పులు రూ. 185 లక్షల కోట్లకు చేరుకోబోతున్నాయి. జీడీపీలో 56.8 శాతం దేశం అప్పులే ఉన్నాయి. ప్రతి ఏడాదీ రూ. 30 లక్షల కోట్లు ప్రభుత్వం అదనంగా అప్పులు చేయాల్సి వస్తున్నది. రాష్ట్రాల పరిస్థితి కూడా ఇంతకంటే దారుణంగా ఉన్నది. ఎన్నికల్లో గెలిచేందుకు రకరకాల ఉచితాలను ప్రకటించిన ప్రభుత్వాలు వాటిని అమలు చేయడం కోసం నానా కష్టాలు పడాల్సి వస్తోంది. మహారాష్ట్రలో లడ్కీ బెహనా పథకం అమలు చేసేందుకు ఏటా రూ. 46వేల కోట్లు ఎలా తేవాలా అని ప్రభుత్వం గింజుకుంటున్నట్లు సమాచారం. నగదు బదిలీల వల్ల ప్రజల వినియోగ సామర్థ్యం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఎంతో కొంత తోడ్పడుతుందనే వాదన ఒకటి ఉన్నది. అయిత నిరుత్పాదక వ్యయం వల్ల జరిగే నష్టాలు అన్నీ ఇన్నీ కావు కదా. ప్రజలకు చేతినిండా పని కల్పించలేని ప్రభుత్వాల అసమర్థత వల్ల ఆర్థిక వ్యవస్థకు ఎంత మేరకు నష్టం జరుగుతుందో, దాని వల్ల సమాజంలో జరిగే నష్టాలు ఎన్నో కూడా ఊహించవచ్చు. 'ఏదీ ఉచితంగా లభించదు. కొందరికి లభించే ఉచితాలకు సమాజంలో మరెవరో చెల్లించాల్సి వస్తుంది' అని ఆర్థికవేత్తలు అంటున్నారు. వేల కోట్లు బ్యాంకులకు అప్పులు బాకీపడిన, విదేశాలకు పరారైన, కోట్ల రూపాయలు పన్నులు ఎగ్గొట్టిన, రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చిన సంపన్నులు మాత్రం ఈ ఉచితాలను భరించడం లేదన్నది మాత్రం వాస్తవం. అందుకే దేశంలో అసమానతలు తగ్గించాలంటే లక్షల కోట్లకు పడగలెత్తిన (సూపర్ రిచ్) సంపన్నులపై మరిన్ని పనులు విధించినప్పుడే దేశంలో అసమానతలు తగ్గుతాయని గత ఏడాది ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో జరిగిన ఒక సెమినార్‌లో ప్రసంగించిన ఫ్రెంచ్ ఆర్థికవేత్త థామస్ పికెటీ అన్నారు. దేశం సంపదలో 40 శాతం పైగా కేవలం ఒక శాతం సంపన్నులు కబళించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బహుశా కార్పొరేట్లకు, సంపన్నులకు రుణాలను రద్దు చేయడం, భారీ ప్యాకేజీని ప్రకటించడం, కొంతమంది సంపన్నులకు అనుకూలంగా విధానాలను రూపొందించడాన్ని ప్రజలు ప్రశ్నిస్తారనే భయంతోనే దేశంలో రాజకీయ పార్టీలు వారిని ప్రలోభపెట్టేందుకు ఉచితాలను ప్రయోగిస్తున్నారేమో అన్న అనుమానం కూడా లేకపోలేదు.

## రాజకీయ ఉపన్యాసాలు చేయొద్దు..

# ప్రకాష్‌కు కాళేశ్వరం కమిషన్ చురక

హైదరాబాద్, జనవరి 22: కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై కాళేశ్వరం కమిషన్ విచారణ కొనసాగుతోంది. ఈరోజు విచారణకు నీటిపారుదలరంగ నిపుణులు వి. ప్రకాష్ విచారణకు హాజరయ్యారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ప్రకాష్ అఫిడవిట్ ఇచ్చారు. అఫిడవిట్‌పై కమిషన్ క్రాస్ ఎగ్జామిన్ చేసింది. మీ ఆలోచనలు అఫిడవిట్‌లో పెట్టారా అని కమిషన్ ప్రశ్నించగా.. లేదని సమాధానం ఇచ్చారు. కమిషన్‌కు సపోర్ట్ చేయడానికి తాను అఫీడవిట్ ఇచ్చినట్లు ప్రకాష్ తెలిపారు. కమిషన్‌కు బయట వ్యక్తుల సపోర్ట్ కోరుకోవడం లేదని.. రికార్డులు అధికారిక డాక్యుమెంట్స్ సహకారం ఉందని కమిషన్ స్పష్టం చేసింది. కమిషన్ ముందు రాజకీయ ఉపన్యాసాలు చేయొద్దని చురకలంటించినట్లు తెలుస్తోంది. అధికారికంగా రికార్డులు డాక్యుమెంట్స్ ఉంటే మాత్రమే మాట్లాడాలి, చెప్పాలని కమిషన్ స్ట్రాంగ్‌గా చెప్పినట్లు సమాచారం. ప్రాణహిత చేవెళ్లను కాళేశ్వరం ప్రాజెక్టుగా ఎందుకు మార్చారని.. తుమ్మిడిహట్టి నుంచి ప్రాజెక్ట్‌ను మేడిగడ్డకు ఎందుకు మార్చారని కమిషన్ ప్రశ్నించగా.. ప్రజల డిమాండ్ - నీటి లభ్యత మేరకే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని ప్రకాష్ తెలిపారు. రిటైర్డ్ ఇంజనీర్ల ఎక్స్‌పర్ట్ కమిటీ మేడిగడ్డ బ్యారేజీకి వ్యతిరేకంగా రిపోర్ట్ ఇచ్చింది కదా? కమిషన్ అడిగిన ప్రశ్నకు.. మేడిగడ్డ వద్ద కట్టొద్దని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ చెప్పలేదని ప్రకాష్ సమాధానం ఇచ్చారు. 2016లో హరీష్, ఈటెల, తుమ్మల ఆధ్వర్యంలో సబ్ కమిటీ కాళేశ్వరం ప్రస్తావన తేలేదు కదా? అన్న కమిషన్ ప్రశ్నకు... వారిచ్చిన ప్రాజెక్టుల రిపోర్టు ఆధారంగానే నీటి





లభ్యత అంశాన్ని బేరీజ్ చేసుకుని కాళేశ్వరం నిర్మాణం జరిగిందని నీటిపారుదలరంగ నిపుణులు వి. ప్రకాష్ సమాధానం ఇచ్చారు.

### ఈరోజు అప్లై చేసినా ఇస్తాం: మంత్రి ఉత్తమ్..

కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసిన తర్వాత ప్రకాష్ మాట్లాడుతూ.. మేడిగడ్డ ప్రాజెక్టుపై కాళేశ్వరం కమిషన్‌ను తప్పుదో పట్టిస్తున్నారన్నారు. మేడిగడ్డ కట్టవద్దని రిటైర్డ్ ఇంజనీర్స్ ఎక్స్పర్ట్ కమిటీ రిపోర్ట్ ఇవ్వలేదని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ కూడా అలాంటి అభిప్రాయం వ్యక్తం చేయలేదన్నారు. ప్రజల డిమాండ్, ఎక్స్పోర్ట్ ఇంజనీర్ల అభిప్రాయాలను గత ప్రభుత్వం పరిగణలోకి

# అమ్మగా ఆ వేదన తెలుసు!

నాలుగేళ్ల తన పిల్లాడికి ఆటిజమ్ అని తెలిసి తల్లడిల్లిపోయింది. కొడుకు కోసం ఎంతో శ్రమపడింది. అతడిలా బాధపడుతున్న మరికొంతమంది పిల్లలకు తల్లయింది. వారందరి కోసం తన ఉద్యోగాన్ని వదిలేసి... ఆటిజమ్ కేంద్రాన్ని నెలకొల్పిన శ్రీనగర్ టీచరమ్మ కుల్సుమా సేవా పథం ఇది... "అబ్బాయి పుట్టాడని ఆనందపడేలోపే విధి మా జీవితాలను తలకిందులు చేసింది. మేం కన్న కలలన్నీ మాయమైపోయాయి. ఎంతగొప్పగా ఊహించుకున్నాం.. వాడి భవిష్యత్తుని! పిల్లాడైతే పెరుగుతున్నాడు కానీ... మానసికంగా పరిపక్వత మాత్రం సాధించలేకపోతున్నాడు. ఇది మమ్మల్ని కలచివేసింది. వాడికి నాలుగేళ్లు వచ్చాయి. చెప్పింది అర్థం చేసుకోలేకపోతున్నాడు. వాడంతట వాడు ఏ పనీ చేసుకోలేకపోతున్నాడు. వాడిలో వాడు బిగ్గరగా నవ్వుకొంటున్నాడు. అంతలోనే ఏడుస్తున్నాడు. శ్రీనగర్ మా స్వస్థలం. మా అబ్బాయి ఫర్మాన్‌ను స్థానిక వైద్యులకు చూపించినా ఎలాంటి ఫలితం కనిపించలేదు. దీంతో ఢిల్లీకి వెళ్లి అక్కడి ఓ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో డాక్టర్లను సంప్రతించాం. వాళ్లు 'ఆటిజమ్'గా నిర్ధరించారు.

ఢిల్లీ చుట్టూ ఆరేళ్లు...

ఫర్మాన్ చికిత్స కోసం తరచూ కశ్మీర్ నుంచి ఢిల్లీ వెళ్లివచ్చేదాన్ని. అలా ఆరేళ్లు తిరిగాను. అదే సమయంలో నేను కూడా ఆటిజమ్‌పై క్రాష్ కోర్స్ ఒకటి చేశాను. ఆక్యుపేషనల్, స్పీచ్ థెరపీల్లో శిక్షణ తీసుకున్నాను. గురుగ్రామ్‌లో ఆటిజమ్‌పై జరిగిన అనేక వర్క్‌షాపుల్లో పాల్గొన్నాను. పలు సంస్థల్లో వాలంటీర్‌గా పని చేసి, అనుభవం గడించాను. ఇవన్నీ ఇంటి దగ్గర మా అబ్బాయిని జాగ్రత్తగా చూసుకోవడానికి. ఢిల్లీలో చికిత్స తరువాత వాడిని ఇంటికి తీసుకువచ్చాం. అయితే లోయలో ఆటిజమ్ కేంద్రమే లేదు. ఆరా తీస్తే ఫర్మాన్‌లాంటి పిల్లలు మా ప్రాంతంలో చాలామందే ఉన్నారని తెలిసింది.

మావాడి కోసం...

నేనైతే మా అబ్బాయిని ఢిల్లీకి తీసుకువెళ్లి చికిత్స చేయించాను. వాడి కోసమే ఆటిజమ్ కోర్స్ కూడా చదివాను. కనుక వాడిని ఎలా చూసుకోవాలో... అలాంటి పిల్లల ప్రవర్తన ఎలా ఉంటుందో నాకు తెలుసు. అది అందరు తల్లితండ్రులకూ సాధ్యం కాదు కదా! మరి వాళ్ల పరిస్థితి ఏంటి? ఈ ఆలోచనతోనే శ్రీనగర్‌లోని బెమినా ప్రాంతంలో 'ఎక్సెప్షనల్ మైండ్స్' పేరిట ఆటిజమ్ సెంటర్ ఒకటి నెలకొల్పాను.



దాంతోపాటు మూడేళ్ల కిందట స్కూల్ కూడా ప్రారంభించాను. ఇప్పుడు ఫర్మాన్‌కు పదహారేళ్లు. వాడితోపాటు మరో ఇరవై మంది పిల్లలున్నారు. నాకు మా అబ్బాయి ఎంతో... మిగిలినవారు కూడా అంతే! వీళ్లందరినీ చూసుకోవడానికి నా టీచర్ ఉద్యోగానికి రాజీనామా చేశాను. ఇప్పుడు ఈ కేంద్రంలో నాతోపాటు మరొక మహిళ కూడా సేవలందిస్తున్నారు.

ముందుగానే గుర్తిస్తే...

పిల్లల్లో ఆటిజమ్ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే... వారిలో మార్పు తీసుకురావచ్చు. విద్య, పునరావాసం ద్వారా ప్రత్యేక లక్షణాలుగల పిల్లల సాధికారతే నా లక్ష్యం. మా కేంద్రంలో కొంతమంది పిల్లలు ఆటిజమ్‌తో పాటు నరాల సంబంధిత రుగ్మతలతో కూడా ఇబ్బంది పడుతున్నారు. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని మా దగ్గర బిహేవియరల్, ఆక్యుపేషన్, స్పీచ్, లాంగ్వేజ్, ఓరల్ ప్లేస్‌మెంట్, ఫిజియో, మ్యూజిక్- ఆర్ట్ థెరపీలు అందిస్తున్నాం. వీటివల్ల వారిలో మానసిక పరివర్తన వస్తుంది. స్నానం చేయడం, డ్రెస్‌లు వేసుకోవడం, తినడంలాంటి పనులు వేరొకరి సాయం లేకుండా వారే చేసుకోగలుగుతారు.

### వారి కోసమే...

ఈ పునరావాస కేంద్రం కోసం ఒక భవనం అద్దెకు తీసుకున్నాం. పిల్లల్ని చూసుకోవడానికి కొంతమందిని నియమించాం. కేంద్రానికి వచ్చే పిల్లల తల్లితండ్రుల నుంచి నామమాత్రపు ఫీజు వసూలు చేస్తున్నాం. ఆ మొత్తాన్ని భవనం అద్దె, స్టాఫ్ జీతాలకు వెచ్చిస్తున్నాం. అయితే స్కూల్‌లో సేవలకు ఫీజు తీసుకోవడంలేదు. ప్రభుత్వం నుంచి గానీ, కార్పొరేట్ సంస్థల నుంచి గానీ మాకు ఎలాంటి సహకారం లేదు. దాని కోసం నేను ఎదురుచూడను. దీని నిర్వహణకు మావారు డబ్బు సమకూరుస్తున్నారు. తల్లితండ్రులను నేను కోరేది ఒక్కటే... ఒకవేళ మీ పిల్లలకు ఆటిజమ్ అని తెలిస్తే, వారిని తక్కువ చేసి చూడవద్దు. ఒక భారంగా భావించకుండా... ప్రేమను పంచండి. వాళ్లు ప్రత్యేకమైన

# గూగుల్ క్లౌడ్ విస్తరణకు ఏపీ అనుకూలం

# : దావోస్ లో సీఎం చంద్రబాబు

విశాఖలో డిజైన్ కేంద్రం ఏర్పాటును పరిశీలించాలని గూగుల్ కు విజ్ఞప్తి

మూలపేటలో పెట్టుబడులకు పెట్రోనాస్ సంస్థకు ఆహ్వానం

దావోస్ లో మూడో రోజు కూడా చంద్రబాబు కీలక సమావేశాలు



సర్వర్‌ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖపట్నంలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాల్సిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌ను కోరారు. గూగుల్ క్లౌడ్ తన సర్వర్ సప్లై చైన్ అనుసంధానించేలా తయారీ యూనిట్‌ను ఏపీలో నెలకొల్పాలని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. సర్వర్ నిర్వహణ సేవల విషయంలో ఏపీని ప్రధాన కేంద్రంగా చేసుకోవాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో భాగంగా దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. మూడో రోజు పర్యటనలో రాష్ట్రానికి పెట్టుబడుల్ని ఆకట్టుకునేందుకు ప్రముఖ సంస్థల అధిపతులతో చర్చలు జరిపారు.

### గూగుల్‌తో ఇప్పటికే పలు ఒప్పందాలు

క్లౌడ్ ప్రొవైడింగ్ రంగంలో ప్రపంచంలో మూడో అతి పెద్ద సంస్థ అయిన గూగుల్ క్లౌడ్.. తన ప్లాట్‌ఫామ్ కింద ఇప్పటికే భారత్‌లోని ఢిల్లీ, ముంబైలో రెండు క్లౌడ్ రీజియన్లు ఏర్పాటు చేసింది. ఇటీవల విశాఖపట్నంలో తమ 'డేటా సిటీ' ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకుంది. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగాన్ని అభివృద్ధి చేయడానికి, రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను పెంపొందించేందకు ఏపీతో ఒప్పందం చేసుకుంది.

### పెట్రోనాస్ ప్రెసిడెంట్‌తో ముఖ్యమంత్రి చర్చలు

పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. 'పెట్రోనాస్' మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ. ప్రస్తుతం గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా, గ్రీన్ మాలిక్యులస్‌కు సంబంధించి భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. 2030 కల్లా ఏడాదికి 5 మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు సంబంధించి కాకినాడ ప్లాంటులో రూ.13,000 కోట్ల నుంచి రూ.15,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. పెట్రోకెమికల్ హబ్‌గా అవతరిస్తున్న మూలపేటలోనూ, అలాగే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌లోనూ పెట్టుబడులు పెట్టాల్సిందిగా ముహమ్మద్ తౌఫిక్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

### పెప్సీకో అధిపతులతో సమావేశం

పెప్సీకో ఇంటర్నేషన్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహోతో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. పెప్సీకో ప్రపంచంలో రెండో అతిపెద్ద ఫుడ్ బెవరేజెస్. ఇప్పటికే ఏపీలోని శ్రీసిటీలో బాటిలింగ్ ప్లాంట్ నిర్వహిస్తున్న పెప్సికో బెవరేజెస్... విశాఖపట్నాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌గా చేసుకుని పెప్సీకో డిజిటల్ హబ్‌ను ఏర్పాటు చేయవచ్చని ముఖ్యమంత్రి సూచించారు. గ్లోబల్ బిజినెస్ సర్వీస్ సెంటర్‌ను విశాఖకు విస్తరించాల్సిందిగా కోరారు. కుర్‌కురే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుతో పాటు పెప్సీకో తమ సప్లై చైన్ ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చేలా ఏపీసీఎన్ఎఫ్‌తో భాగస్వామ్యం కావాలని సూచించారు. బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయ ప్రతినిధి హమద్ అల్ మహ్మూద్, ముంతాలకత్ సీఈవో అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించిన ముఖ్యమంత్రి... స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసం ఏపీకి రావాలని వారిని ఆహ్వానించారు.

# సోషల్ మీడియా వినియోగంపై ఎలాన్ మస్క్ హెచ్చరిక



సోషల్ మీడియా.. ఇప్పుడిది జీవితాల్లో భాగం.. కాదు కాదు.. ఇదే జీవితం.. పొద్దున లేచింది మొదలు.. తిన్నామా, తాగామా, బాధగా ఉన్నామా, సంతోష పడుతున్నామా.. ఇలా ప్రతీ విషయాన్ని ఫేస్ బుక్ లో పంచుకోకుండా ఉండలేము. ఇలా సోషల్ మీడియా మన జీవితాలను ఆక్రమించేసింది. అవి లేకుండా క్షణం కూడా గడపలేని బలహీనులను చేసింది.

### వేటికైనా ఇట్టే ఆకర్షితులయ్యే చిన్నారుల పరిస్థితి ఏంటి?

విచక్షణా జ్ఞానంతో మంచి చెడు తేడా గ్రహించగల స్వీయ నియంత్రణ పాటించగల పరిస్థితుల్లో ఉన్న మనమే.. ఇలా మారిపోయాం అంటే.. ఇక వేటికైనా ఇట్టే ఆకర్షితులయ్యే చిన్నారుల పరిస్థితి ఏంటి? పిల్లల జీవితాలను సోషల్ మీడియా ఎలా ప్రభావితం చేస్తోంది? కాలక్షేపానికి ఉపయోగించాల్సినసామాజిక మాధ్యమాలు పిల్లలకు వ్యసనంగా మారకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

### గేమ్స్ కి బానిసలైపోయేలా యాప్స్ డిజైన్..

కొన్ని ఆన్ లైన్ గేమ్స్ ఎంత ప్రమాదకరమైనవి అంటే.. ఓ స్టేజ్ తర్వాత కొందరు ఆ గేమ్ లో పూర్తిగా ఇన్వాల్వ్ అయిపోతారు. ఓ రకంగా ఆ గేమ్ కి బానిసలైపోతారు. అక్కడ ఇన్ స్ట్రక్షన్ లో ఏముంటే అవి గుడ్డిగా చేస్తూ పోతారు. తప్పా? ఒప్పా? అన్న ఆలోచన ఉండదు. మంచి చెడు గుర్తించలేరు.చివరకు ఆ గేమ్ మాయలో పడి కొందరు బలవన్మరణాలకు పాల్పడుతుంటారు. ఎందుకుంటే, ఆ గేమ్స్ లో అలా పిల్లలు, పెద్దలు అన్న తేడా లేకుండా అందరినీ అట్రాక్ట్ చేసే జిమ్మిక్కులు ఉంటాయి.

### ఒక్కసారి చిక్కుకుంటే ఇక బయటపడటం అసాధ్యం..

ఒక్కసారి వాటిలో చిక్కుకుంటే ఇక బయటపడటం అసాధ్యం. సోషల్ మీడియా కూడా ఇలాంటిదేనన్నది ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ హెచ్చరిక.. కొన్ని గేమ్స్ తో ప్రమాదరకం కాకపోయినప్పటికీ.. సోషల్ మీడియాకు అంతకంతకు అలవాటు పడే ఏఐ ఆల్గారిథమ్స్ ఉంటాయని, కాబట్టి తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని ఆయన హెచ్చరిస్తున్నారు. పిల్లల మానసిక వైద్యులు కూడా ఇవే సూచనలు చేస్తున్నారు.

### పిల్లల సోషల్ మీడియా వినియోగంపై తల్లిదండ్రులకు ఎలాన్ మస్క్ కీలక సూచనలు..

- పిల్లల సోషల్ మీడియా వినియోగంపై ఎలాన్ మస్క్ హెచ్చరిక
- పిల్లలు ఎక్కువగా సోషల్ మీడియా వినియోగిస్తే హాని కలుగుతుందని వార్నింగ్
- పిల్లలు ఎక్కువసేపు ఎంగేజ్ అయ్యేలా సోషల్ మీడియా యాప్స్ ను డిజైన్ చేస్తున్నారని ఆరోపణ
- పిల్లలను తల్లిదండ్రులు కనిపెడుతూ ఉండాలన్న మస్క్
- పిల్లల సోషల్ మీడియా వినియోగానికి పరిమితి పెట్టాలని సూచన
- సోషల్ మీడియాలో చిక్కుకుపోతున్న యూజర్లు

ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్ స్టాగ్రామ్ లేకుండా ఉండలేని స్థితి

- బలహీనత, వ్యసనంగా మారిన సోషల్ మీడియా వినియోగం
- చిన్నతనం నుంచే ఫోన్ ఆపరేట్ చేస్తున్న పిల్లలు

సోషల్ మీడియా వినియోగంతో తగ్గిపోతున్న పిల్లల ఆలోచనాశక్తి

- జాగ్రత్త పడకపోతే ముప్పు తప్పదని నిపుణుల హెచ్చరిక

# మాల్దీవులు కష్టాల్లో ఉంది.. సాయం చేసి ఆదుకోండి

హిందూ మహాసముద్రం లోతట్టు ప్రదేశంలో ఉండే మాల్దీవులు అంతర్జాతీయ సాయానికి నోచుకోవడం లేదని ఆ దేశ అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు ఆందోళన వ్యక్తం చేశారు.వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల వల్ల సముద్ర మట్టాలు పెరిగిపోతున్నాయని, వాటినుంచి రక్షణ కల్పించుకునేందుకు తమకు అంతర్జాతీయ నిధులు సమకూర్చాలని ఆయన కోరారు. ప్రపంచవ్యాప్తంగా కేవలం 0.003 ఉద్గారాలు మాత్రమే మాల్దీవుల నుంచి వెలువడుతున్నాయని, కానీ పర్యావరణ సంక్షోభం, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు నష్టపోతున్న దేశాల్లో మాల్దీవులు ప్రథమస్థానంలో ఉంటోందని ముయిజ్జు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు ప్రముఖ బ్రిటన్ పత్రిక ది గార్డియన్ కథనాన్ని ప్రచురించింది. ధనిక దేశాలన్నీ మానవతా దృక్పథంతో సాయం చేసి మాల్దీవులు లాంటి దేశాలను ఆదుకోవాలని ఆయన అభ్యర్థించారు.పర్యటకమే ప్రధాన వనరుగా మనుగడ కొనసాగిస్తున్న ద్వీప దేశాలు (ఎస్ఐడీఎస్) ప్రతీ పదేళ్లకోసారి సమావేశమవుతుంటాయి. ఇక్కడ ఆయా దేశాల అభివృద్ధే లక్ష్యంగా చేపట్టాల్సిన చర్యల గురించి చర్చిస్తారు. తాజాగా మాల్దీవులు, అటిగ్వా, బార్బుడా సంయుక్త అధ్యక్షతన సోమవారం సదస్సు ప్రారంభం కానుంది. ఈనేపథ్యంలో ముయిజ్జు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నామమాత్రపు అభివృద్ధి సాధించిన దేశాల ఆదాయంతో పోలిస్తే.. అందులో కేవలం



14శాతం ఆదాయం మాత్రమే ఎస్ఐడీఎస్ దేశాలకు వస్తోందని ముయిజ్జు వ్యాఖ్యానించారు. కానీ, ప్రపంచ ద్రవ్యనిధి లెక్కల ప్రకారం మాల్దీవుల తలసరి జీడీపీ చిలీ, మెక్సికో, మలేషియా, చైనా తలసరి జీడీపీ కంటే ఎక్కువగా ఉంది. సముద్ర మట్టాల పెరుగుదల వల్ల కలిగే నష్టాలను భర్తీ చేసేందుకు మాల్దీవులకు కనీసం 500 మిలియన్ డాలర్ల ధనం అవసరమవుతుందని ముయిజ్జు పేర్కొన్నారు.

ధనిక దేశాలు సాయం చేయకపోతే ఇంతపెద్ద మొత్తాన్ని సమకూర్చుకోవడం తలకు మించిన భారమవుతుందన్నార ు.తొలిసారిగా 1994లో మొదటి ఎస్ఐడీఎస్ సమావేశం జరిగింది. సముద్రజలాలు పెరగడం వల్ల ఎదురయ్యే సమస్యలపై ప్రధానంగా చర్చించారు. మాల్దీవులలోని 1,192 ప్రాంతాల్లో యేటా సముద్ర మట్టం 3.3 అడుగుల మేర పెరుగుతుందని అంచనా వేశారు. అయితే, అప్పటి మాల్దీవుల అధ్యక్షుడు అబ్దుల్ గయూమ్ ముందస్తు చర్యల్లో భాగంగా మాలె సమీపంలో సముద్ర మట్టానికి 2 మీటర్ల ఎత్తులో 2 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో కృత్రిమ దీవిని నిర్మించి పర్యటకానికి ఎలాంటి ఇబ్బందీ లేకుండా జాగ్రత్తపడ్డారు. మరోవైపు గతేడాది సెప్టెంబరులో అధ్యక్షుడిగా ఎన్నికైన ముయిజ్జు.. పెరుగుతున్న సముద్రమట్టం వల్ల కలిగే నష్టాన్ని నివారించేందుకు దాదాపు 30వేల అపార్ట్‌మెంట్‌లతో 'రాస్ మాలె' పేరిట కృత్రిమ ద్వీపాన్ని ఆవిష్కరించారు. అయితే, దీనిని మౌలిక సదుపాయాల కల్పనగా వర్గీకరించినందున వాతావరణ నిధులకు అర్హత సాధించలేకపోయింది. అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటినుంచి ముయిజ్జు చైనాకు అనుకూలంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. మాల్దీవులలోని కీలక నిర్మాణపనులను చైనా సంస్థలకే కట్టబెడుతున్నారు.

# ఇది ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన రహదారి



ఈ రహదారి బొలీవియాలో ఉంది. దీనిని ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన రహదారిగా పిలుస్తారు. దీని పేరు నార్త్ యుంగాస్ రోడ్, ప్రజలు దీనిని డెత్ రోడ్ అని కూడా పిలుస్తారు.ఒకప్పుడు ఇక్కడ ఏటా 200-300 మంది ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. అందుకే ఈ రహదారి పేరు మరణ రహదారిగా మారింది. 70 కి.మీ పొడవైన ఈ రహదారి కొండచరియలు విరిగిపడటం, పొగమంచు, కొండచరియలు విరిగిపడే అవకాశం ఉంది. రహదారి కొన్ని వంకల వద్ద మాత్రమే 10 అడుగుల కంటే ఎక్కువ వెడల్పు ఉంటుంది. చాలా చోట్ల చాలా ఇరుకైనది.

### వర్షపు రోజుల్లో ఇది మరింత ప్రమాదకరం

1995 సంవత్సరంలో ఇంటర్ అమెరికన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఈ రహదారిని ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన రహదారిగా ప్రకటించింది. ఈ రహదారిపై పెద్ద వాహనాన్ని సౌకర్యవంతంగా నడపడానికి తగినంత వెడల్పు లేదు. వర్షపు రోజులలో ఇది మరింత జారే అవుతుంది. ఇక్కడ ఎప్పుడు ప్రమాదం జరిగినా 2000 నుంచి 15000 అడుగుల ఎత్తు నుంచి వాహనాలు నేరుగా బిలంలోకి వస్తాయి. చెడు వాతావరణంలో ఈ రహదారిపై సాహసం చేయడం మృత్యువును ఆహ్వానించడం కంటే తక్కువ కాదు.

### ఈ రోడ్డును ఎవరు నిర్మించారు?


1930 లలో పరాగ్వే, బ్రెజిల్ మధ్య జరిగిన చాకో యుద్ధంలో పట్టుబడిన పరాగ్వే ఖైదీలు ఈ రహదారిని నిర్మించారు. ఇంతలో ఖైదీలు పర్వతాన్ని కట్ చేసి ఈ రహదారిని తయారు చేశారు. ఈ రహదారి ప్రమాదకరంగా ఉన్నప్పటికీ రెండు నగరాల మధ్య దూరాన్ని కూడా సులభతరం చేస్తుంది.ఈ రహదారి బొలీవియా రాజధాని లా పాజ్‌ను కొరైకో నగరంతో కలుపుతుంది. 2006 వరకు, ఈ రెండు నగరాల మధ్య ఈ రహదారి మాత్రమే ప్రయాణ మార్గంగా ఉంది. కానీ 2009 లో ప్రభుత్వం మరొక రహదారిని నిర్మించింది. ఇది కాకుండా, ఈ రహదారిపై ప్రభుత్వం అనేక భద్రతా ఏర్పాట్లు చేసింది. దీని కారణంగా ఇది ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన రహదారి కాదు. రహదారి చుట్టూ దట్టమైన అడవులు, కొండలు, కొండ చరియలు ఉన్నాయి.

## అంతర్జాతీయ న్యాయస్థానం ఆదేశాలు బేఖాతరు.. రఫాపై ఇజ్రాయెల్ ముమ్మర దాడులు



అంతర్జాతీయ న్యాయస్థానం మొట్టికాయలు వేసినప్పటికీ ఇజ్రాయెల్ తీరులో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. దక్షిణ గాజాలోని రఫాపై సైనిక చర్యను తక్షణమే నిలిపివేయాలన్న ఐసీజే ఆదేశాలను ఇజ్రాయెల్ బేఖాతరు చేసింది.శనివారం కూడా రఫా నగరంపై తుపాకులతో విరుచుకుపడింది. హమాస్ ఉగ్రవాదుల ఏరివేత పేరుతో సామాన్యులను భయభ్రాంతులకు గురి చేస్తోంది. గాజాలో ఇజ్రాయెల్ నరమేధానికి పాల్పడుతోందని ఆరోపిస్తూ దక్షిణాఫ్రికా వేసిన పిటిషన్‌పై శుక్రవారం 15 మంది న్యాయమూర్తుల ఐసీజే ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.సైనిక చర్యను వెంటనే ఆపేయాలని ఐసీజే ఆదేశించింది. అంతేకాకుండా గాజాకు మానవతాసాయం అందేలా రఫా క్రాసింగ్‌ను తెరవాలని పేర్కొంది. ఐక్యరాజ్యసమితి (ఐరాస) దర్యాప్తు సంస్థలను, నిజ నిర్ధారణ కమిటీలను గాజాలోకి అనుమతించాలని స్పష్టం చేసింది. నెలలోగా తమ ఆదేశాల అమలుకు సంబంధించిన పురోగతిని వివరిస్తూ నివేదిక ఇవ్వాలని తెలిపింది. అయితే వాటన్నింటినీ ఇజ్రాయెల్ పెడచెవిన పెడుతూ యధావిధిగా దాడులు కొనసాగిస్తోంది.ఐసీజే ఆదేశాలు అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఉన్నప్పటికీ, వాటిని అమలుచేసే యంత్రాంగాలు మాత్రం లేవు. దీంతో ప్రపంచ న్యాయస్థానం ఆదేశాలు ఇజ్రాయెల్‌పై ఎలాంటి ప్రభావం చూపించలేకపోయాయి. అంతేకాకుండా తమ పౌరుల రక్షణ కోసం దాడులు చేయడం తప్పు కాదని, ఈ విషయంలో ఐసీజే అభిప్రాయం సరికాదని ఇజ్రాయెల్ నొక్కి చెప్పింది. పాలస్తీనా పౌరులను ఇబ్బంది పెట్టేందుకుగానీ, వారి జీవన పరిస్థితులను చిన్నాభిన్నం చేసేందుకు గానీ తాము సైనిక కార్యకలాపాలు చేపట్టడం లేదని ఆ దేశ జాతీయ భద్రతా సలహాదారు హనెబ్గీ వెల్లడించారు. ఆ ఆలోచనే తమకు లేదని అన్నారు. మరోవైపు ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ సాధించే దిశగా ఫ్రాన్స్ ప్రయత్నాలు కొనసాగిస్తోంది.

## కారులో వెళ్తూ గూగుల్ మ్యాప్‌ను గుడ్డిగా ఫాలో అయ్యి




తెలియని ప్రాంతాలకు వెళ్లడానికి గూగుల్ మ్యాప్‌లను చాలా మంది వాడుతున్నారు. చాలా వరకు అది కచ్చితంగానే తీసుకెళ్తున్నప్పటికీ, దాన్ని గుడ్డిగా నమ్మితే మాత్రం ప్రమాదాలు తప్పవు. తాజాగా, హైదరాబాద్‌కు చెందిన కొందరు కేరళలో గూగుల్ మ్యాప్ ను ఫాలో అవుతూ వెళ్లి నీటి ప్రవాహంలోకి వెళ్లిపోయారు.అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడ్డారు. కానీ, వారి కారు మాత్రం నీటిలో మునిగిపోయింది. దక్షిణ కేరళ జిల్లాలోని కురుప్పంతర సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గత అర్ధరాత్రి ఓ మహిళ సహా నలుగురు వ్యక్తులు అలప్పుజ వైపు వెళు తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.వారు ప్రయాణించిన దారి భారీ వర్షాల కారణంగా నీటితో నిండిపోయిందని అధికారులు తెలిపారు. అయితే, ఆ నలుగురు హైదరాబాదీయులకు ఆ ప్రాంతం గురించి తెలియని కారణంగా వారు గూగుల్ మ్యాప్‌లను వాడారు. వారు నీళ్లలో పడిపోగా వెంటనే పోలీసు పెట్రోలింగ్ యూనిట్, స్థానికులు అప్రమత్తమై రక్షించారు.కేరళలో గతంలోనూ ఇటువంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. నిరుడు అక్టోబరులో ఇద్దరు యువ వైద్యులు కారు ప్రమాదంలో ఇదే విధంగా ప్రాణాలు కోల్పోయారు. వారు కూడ గూగుల్ మ్యాప్స్‌నే వాడి డ్రైవ్ చేశారు

## చైనా ల్యాబ్‌లో మరో ప్రాణాంతక వైరస్?



చైనాలోని హెబీ మెడికల్ యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తలు ఎబోలా తరహాలోని మరో కొత్త వైరస్‌ను సృష్టించారు. ఎబోలా మాదిరిగానే ఈ వైరస్ చాలా ప్రమాదకరమైనది.మనిషిని కేవలం మూడు రోజుల్లోనే చంపేస్తుంది. వ్యాధికారక ప్రభావాలను అధ్యయనం చేసేందుకే శాస్త్రవేత్తులు ఈ వైరస్ సృష్టించారు. అయితే ఇప్పుడు ఈ వైరస్ ప్రయోజనాలు, ప్రమాదాలపై సర్వత్రా చర్చ జరుగుతోంది. శాస్త్రవేత్తలు కనుగొన్న ఈ వైరస్ స్వభావం సింథటిక్ అని తెలుస్తోంది. ఈ అధ్యయన నివేదిక సైన్స్ డైరెక్ట్‌లో ప్రచురితమయ్యింది.ఎబోలా వైరస్‌ను ఉపయోగించి సృష్టించిన ఈ కొత్త వైరస్‌పై సాగిస్తున్న పరిశోధన వివాదాస్పదంగా మారింది. అయితే ఈ పరిశోధన ఉద్దేశ్యం వివిధ వ్యాధులను నివారించడం, లక్షణాలను పరిశోధించడం అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ వైరస్ మనిషి శరీరంపై ఎబోలా లాంటి ప్రభావాన్నే చూపుతుంది. పరిశోధకుల బృందం ఎబోలా వైరస్ నుండి గ్లైకోప్రొటీన్ (జీపీ)ని స్వీకరించేందుకు వెసిక్యులర్ స్టోమాటిటిస్ వైరస్ (వీఎస్‌వీ)ని ఉపయోగించింది.ఈ వైరస్‌ను శాస్త్రవేత్తలు సిరియన్ హామ్స్టర్స్ (జంతు జాతులు) సమూహంపై పరీక్షించారు. వీటిలో ఐదు మగ, ఐదు ఆడ జాతులున్నాయి. ఈ జంతువులకు ఈ వైరస్‌ను ఇంజెక్ట్ చేయగా, వాటిలో ఎబోలా లాంటి లక్షణాలు కనిపించాయి. మూడు రోజుల్లో అవన్నీ మృతి చెందాయి. ఈ వైరస్ ఇంజక్ట్ చేయగానే కొన్ని జంతువుల కళ్లు దెబ్బతిన్నాయి. ఆప్టిక్ నరాలలోపై తీవ్రమైన ప్రభావం కనిపించింది. కాగా 2014- 2016 మధ్య కాలంలో ఆఫ్రికన్ దేశాలలో ఎబోలా వ్యాప్తి చెందింది. దీనివల్ల వేలాది మంది మృత్యువాత పడ్డారు.

## నేటి నుండి రెండు రోజులపాటు సియోల్‌లో త్రైపాక్షిక శిఖరాగ్ర సదస్సు



నాలుగేళ్ల విరామం తరువాత చైనా, జపాన్, ద. కొరియా దేశాలతో కూడిన తొమ్మిదో త్రైపాక్షిక శిఖరాగ్ర సదస్సు ఆది, సోమ వారాల్లో ఇక్కడ జరగనుంది. ఈ సదస్సుకు జపాన్ ప్రధాని కిషిదా, ద.కొరియా అధ్యక్షులు యూన్ సుక్ యోల్, చైనా ప్రధానికి లీ ఖియాంగ్ హాజరవుతు న్నారు.ఆగేయాసియా దేశాల సుస్థిరత ప్రోత్సహించడం, ఆర్థిక, వాణిజ్య, భద్రత , ఆరోగ్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి ఆరు రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడంపై ఈ సదస్సు దృష్టి సారించనుంది. అలాగే వీటి మధ్య సాధారణ సంబంధాల పునరుద్ధరణపై ప్రత్యేకంగా కేంద్రీకరించనుంది. వీటితోబాటు అంతర్జాతీయ, ప్రాంతీయ పరిస్థితులపై మూడు దేశాల నేతలు చర్చించనున్నట్లు ద.కొరియా విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఎనిమిదో శిఖరాగ్ర సదస్సు 2019లో జరిగింది.

# భారతీయ వ్యోమగాములకు నాసా శిక్షణ

భారతీయ వ్యోమగాములకు నాసా శిక్షణ ఇవ్వనుంది. ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వ్యోమగాములను పంపే ఉద్దేశంతో ఈ శిక్షణ ఉండనున్నట్లు భారత్‌లోని అమెరికా రాయబారి ఎరిక్ గార్సెటి తెలిపారు.ఏడాది తర్వాత భారతీయ వ్యోమగాములకు నాసా అడ్వాన్స్‌డ్ శిక్షణ ఉంటుందని ఆయన వెల్లడించారు.అమెరికా, ఇండియా మధ్య కమర్షియల్ స్పేస్ కాన్ఫరెన్స్ అన్న అంశంపై బెంగుళూరులో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా, భారత్ బిజినెస్ కౌన్సిల్ ఈ సమావేశాన్ని నిర్వహించింది. ఈ త్వరలోనే సతీష్ ధావన్ సెంటర్ నుంచి నిసార్ శాటిలైట్‌ను ప్రయోగించనున్నట్లు గార్సెటి తెలిపారు.అంతేకాకుండా తమ పౌరుల రక్షణ కోసం దాడులు చేయడం తప్పు కాదని, ఈ విషయంలో ఐసీజే అభిప్రాయం సరికాదని ఇజ్రాయెల్ నొక్కి చెప్పింది. పాలస్తీనా పౌరులను ఇబ్బంది పెట్టేందుకుగానీ, వారి జీవన పరిస్థితులను చిన్నాభిన్నం చేసేందుకు గానీ తాము సైనిక కార్యకలాపాలు చేపట్టడం లేదని ఆ దేశ జాతీయ భద్రతా సలహాదారు హనెబ్గీ వెల్లడించారు. ఆ ఆలోచనే తమకు లేదని అన్నారు. మరోవైపు ఇజ్రాయెల్- హమాస్ మధ్య కాల్పుల విరమణ సాధించే దిశగా ఫ్రాన్స్ ప్రయత్నాలు కొనసాగిస్తోంది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710